
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 16, ఆగష్టు 2024 — 16 పేజీలు



వివరాలు 2లో..

## స్వాతంత్ర్య ఫలాలు

# అందరికి అందాలి

ఎందరో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని, స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ పంచాలని రాష్ట్రష నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పోలీస్ పరియడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి పాల్గొన్నారు. జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆవిష్కరించి, వందనాన్ని స్వీకరించి, జాతీయ గీతాన్ని తెలంగాణ రాష్ట్రష గీతాన్ని ఆలపించారు. తదుపరి పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేసిన ఓపెన్ టాప్ వాహనంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి సంప్రదాయ సిద్ధ పోలీస్ కవాతు స్వీకరించారు. తదుపరి మంత్రి మాట్లాడుతూ.. ప్రియమైన జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా న్యాయ మూర్తులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయయులకు, కర్షిక, కార్మిక విద్యార్థులకు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంలో తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలో మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పథకాలను పేదలకు అందించామని జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్‌టీసీ బస్సులలో 1.29 కోట్ల మంది మహిళలు ఇప్పటి వరకు ప్రయాణించారని, వీరికి రూ.66.84 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం చెల్లించినదని, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యంను అందించుటకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షలకి పెంచటం జరిగిందని, జిల్లాలో ఈ పథకం ద్వారా 19096 మంది చికిత్స పొందరాని తెలిపారు. పేదోళ్ల సొంత ఇంటి కలను నెరవేర్చుటకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రంలో 4.5 లక్షల ఇల్లులు నిర్మించుటకు ఇంటికి రూ.5లక్షల చొప్పున ఇవ్వడం జరుగుతుందని, హుజుర్‌నగర్ ఆదర్శ కాలనీలో 2160







రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## నల్గొండ జిల్లా సర్వోత్తముఖాభివృద్ధికి అందరి సహకారం అవసరం

16లో...

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా సర్వోత్త ముఖాభివృద్ధికి అందరి సహకారం అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలపై సందేశం ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటలలోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తమ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో రెండు కోట్ల 27 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఇందుకు ఆర్టీసీకి 98 కోట్ల 26 లక్షల రూపాయలు లబ్ధి పొందిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పరిమితిని 5 నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలో 33 వేల 312 మంది చికిత్సలు చేయించుకోని లబ్ధి పొందారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయనున్నామని 3500 చొప్పున జిల్లాలో మొత్తం 21 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నామని తెలిపారు. 500 రూపాయలకే ఎల్‌పిజి సిలిండర్ పథకం కింద రెండు లక్షల 38 వేల 251 మందికి







## అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలి

16లో...

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జిల్లా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్......



వందనం చేస్తున్న కలెక్టర్

## జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలి

12లో...

ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

*భువనగిరి ప్రభాతవార్త:*

కలిసికట్టుగా పనిచేసి జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా



# స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలి

**మొదటి పేజి తరువాయి :**

ఇండ్ల పున్నరుద్ధరణ పనులు 74.80కోట్లతో జరుగుతున్నాయని, అలాగే గ్యాస్ సిలిండర్‌ని రూ.500 అందిస్తున్నామని, ఇప్పటివరకు జిల్లాలో 1.48 లక్షల మంది లబ్ధిదారులకు రూ.7కోట్ల సబ్సిడీతో 2.37 లక్షల గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరిగిందని, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్‌ని ఉచితంగా అందజేయటం జరిగిందని, జిల్లాలో 1.75 లక్షల కుటుంబాలకు రూ.28.5కోట్లతో ఉచిత విద్యుత్‌ని అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని, జిల్లా ప్రజల జీవితాలలో వెలుగు నింపటమే నా









లక్ష్యం అన్ని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులైన సూర్యాపేట నివాసి అంజయ్య, గరిడేపల్లి నివాసి పుల్లారెడ్డి, సూర్యాపేట నివాసి జానకి రాములకు సన్మానం చేశారు. తదుపరి విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను విక్షించి విద్యార్ధులతో ఫోటోలు దిగి ప్రోత్సాహించారు. రూ.52.44 కోట్ల చెక్కుని స్వయం సహాయక సంఘాల వారికి, రూ.35.36 కోట్ల చెక్కును మెప్మా వారికి మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నీగేశ్వరరావు, ఆర్‌డిఓ వేణు మాధవ్, జడ్పీ సీఈఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డిడబ్ల్యూఓ నరసింహ రావు, డిటిడిఓ శంకర్, డిఈఓ అశోక్, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు ప్రశంస పత్రాలను అందజేసిన కలెక్టర్

### -ఛాయాచిత్ర ప్రదర్శన స్టాల్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ

ప్రభాతవార్త, సూర్యాపేట:



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పోలీస్ పరియడ్ గ్రౌండ్‌లో జిల్లాలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చటంలో అలాగే అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయటంలో అత్యుత్తమ ప్రతిభ చూపెట్టిన అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి ప్రశంస పత్రాలు అందజేశారు. తదుపరి పౌర సంబంధాల శాఖవారిచే ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన స్టాల్‌ని జిల్లా కలెక్టర్‌తో కలిసి జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. జిల్లాలో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన ఛాయ చిత్ర ప్రదర్శనను వీక్షించారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్, వ్యవసాయ శాఖ, ఉద్యానవనం శాఖ, సివిల్ సప్లై, ఎస్‌సీ వెల్ఫేర్, ఐసిడిఎస్, ట్రైబల్ వెల్ఫేర్, మిషన్ భగీరథ, మెప్మా ఇన్నోవేటివ్, షీ టీమ్స్ వారిచే ఒక స్టాల్, డిఆర్‌డిఏ వారిచే రెండు స్టాల్స్, విద్య శాఖ వారిచే 2 స్టాల్స్, వైద్య శాఖ వారిచే 2 స్టాల్స్, పశు సంవదర్ధన శాఖ వారిచే 3 స్టాల్స్ ఏర్పాటు చేసిన అన్ని స్టాల్స్ జిల్లా కలెక్టర్, ఎస్‌పీ వీక్షించారు. వ్యవసాయ శాఖ వారిచే మందులను పిచికారీ చేసే డ్రోన్‌ని గాలిలో ప్రయోగించి జిల్లా కలెక్టర్ ఆపరేట్ చేసి డ్రోన్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, అదనపు ఎస్‌పీ నాగేశ్వరరావు, జడ్పీ సీఈఓ అప్పారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన

# మువ్వన్నెల జెండా

### ..లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రత్యేక ఆకర్షణ

త్రిపురారం,15ఆగష్టు,ప్రభాతవార్త:

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలతోపాటు విద్య వ్యాపార వాణిజ్య సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల ప్రత్యేక అధికారి, వందనపు శ్రీదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వీరశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా ప్రభుత్వ కార్యాల యాలలో సంబందిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిదంగా పలు పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారుల గీతాలాపన, విభిన్న వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాకంతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి బోనాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయులు కందిమల్ల దామోదర్ ఆధ్వరనయంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భగా వివిద రంగాలలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రానికి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతులమీదుగా పలు అవార్డులను ప్రధానం చేశారు. కెవికె కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు, శాస్త్రవేత్త రాములమ్మలకు ఉత్తమ సేవల కేటగిరిలో అవార్డులు ప్రధానం చేయగా, వారిని కెవికె సిబ్బంది, రైతులు అభినందించారు.



## ఉత్తమ ఎంపివోగా ఆంజనేయులు

మోతె,15ఆగష్టు,ప్రభాతవార్త:



స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో మండల ఎంపివోగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులుకు జిల్లా ఉత్తమ ఎంపివోగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతులమీదగా ప్రశంసా ప్రతం అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందడంపట్ల ఎంపివో ఆంజనేయులుని మండల పరిషత్ కార్యాలయంలోని సిబ్బంది, మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా రేణుక:**

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా మండల పరిదిలోని రాఘవపురం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి రేణుక జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ తన సేవలను ఉన్నతాధికారులు గుర్తించి ఈ పురస్కారం అందించడం ఆనం దంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు చేరువై వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిఆరు. మండలంఓని జిల్లా ఉత్తమ కార్యదర్శిగా పురస్కారం రావడం పట్ల గ్రామస్తులు తోటి పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.



## నాగార్జునసాగర్ డ్యాం సందర్శకులకు

# పోలీసు వారి సూచనలు


నాగార్జునసాగర్ 15 ప్రభాతవార్త

మీ యొక్క వాహనాలు పోలీసు వారు సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపవలెను. నాగార్జునసాగర్ రోడ్డు (ఎన్ఎస్ 565) మొత్తం ఘాట్ సెక్షన్ ఉన్నందున ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేయడం నిషిద్ధం, ప్రమాదకరం. కృష్ణా నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉన్నందున నదిలోకి దిగడం నిషిద్ధం మరియు ప్రమాదకరం. సందర్శకులు పోలీసు వారు సూచించిన ఈ క్రింది ప్రదేశములలో మాత్రమే పార్కింగ్ చేయవలెను.

పార్కింగ్ ప్రదేశాలు : ప్రధాన రహదారి కొత్త బ్రిడ్జి నుంచి టిఎస్ జెన్‌కో పవర్ హౌస్ వరకు శివాలయం టెంపుల్ మీదుగా ఉన్న రోడ్డుపై ఇరువైపుల. టిఎస్ జెన్‌కో గెస్ట్ హౌస్ నుంచి డిఎవి స్కూల్ మీదుగా టైగర్ కాలనీలో 420 లైన్ వరకు రోడ్డుపై ఇరువైపుల.

**డిఎవి స్కూల్ నందు.**

జెన్‌కో ఎస్‌బిఐ ఏటిఎం నుండి పైలాన్ ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డుపై ఇరువైపుల. మీ యొక్క వాహనాలు పోలీసు వారు నిర్ధేశింపబడిన పై ప్రదేశాలలో రోడ్డుకి ఇరువైపులా పార్కింగ్ చేయగలరు. నాగార్జునసాగర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 565) పై వాహనాలు నిలిపి ఉంచడం ప్రమాదకరం మరియు ట్రాఫిక్‌కు అంతరాయం కావున వాహనాలు రహదారిపై పార్కింగ్ చేయడం నిషిద్ధం. భద్రతా కారణాల దృష్ట్యా నాగార్జునసాగర్ డ్యాం పైకి అనుమతి నిషేధము. మీ యొక్క ప్రయాణంలో ఏదైనా ఇబ్బంది కలిగినచో డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరు. పోలీసు వారి సూచనలు మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ యొక్క ట్రిప్‌ని ఆనందించండి మరియు క్షేమంగా మీ యొక్క గమ్యస్థానాలను చేరుకోండి.



# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





చౌటుప్పల్, ఆగస్టు 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెట్రోల్ బంకులు, రాజకీయ పార్టీల కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ ఇంచార్జీ తహశీర్ హరిక్రిష్ణ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి పి.రవీందర్, ఎసిపి కార్యాలయం వద్ద ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి వి.రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో కార్యాలయం ముందు చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి, సిహెచ్‌సిలో వైద్యాధికారిణి అలివేలు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఓ ముత్యాల నాగరాజులతో పాటు వ్యాపార, వాణిజ్య సముదాయాలు, వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఆవ్కిరించారు. వేడుకల్లో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బిజెపి కార్యాలయం వద్ద కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, సిపిఐ కార్యాలయం వద్ద పల్లె శేఖర్‌రెడ్డిలతో పాటు వివిధ పార్టీల నాయకులు తదితరులున్నారు. ఆయా గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


చౌటుప్పల్, ఆగస్టు 15 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్షులు దేప శ్యామ్‌సుందర్ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అసూవులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ, రాష్ట్ర అభ్యున్నతి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు పబ్బు రాజుగౌడ్, బొంతల ఓంప్రకాష్, సీనియర్ సభ్యులు అత్తపురం భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, మాజీ అధ్యక్షులు మల్కాజిగిరి బాబు, ఈడ్దుల హరిప్రసాద్, దేప నాగేష్, బుర్ర ముత్యాలు, పబ్బు శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శులు ఈడ్దుల ఐలయ్య, ఈడ్దుల మస్తాన్‌బాబు, నెల్లికంటి హరిప్రసాద్, సంఘం సభ్యులు వెంకటరెడ్డి, యాదగిరి, గిరివర్ధన్, ఇంద్రసేనా, అశోక్, బాబు, కేశవ్, గురుప్రసాద్, శివ, శ్రీకాంత్, శేఖర్, విజయ్, సాయినేత, ప్రభాకర్, నరసింహా, సందీప్, వంశీధర్, రాజేష్, పరమేష్, సురేష్, నరేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త



బీబీనగర్ మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎయిమ్స్ వద్ద డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ బాటియా, సింగిల్‌విండో కార్యాలయం వద్ద చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల అద్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి జెండా లను ఆవిష్కరించారు. వేడుకల్లో పంజాల రామాంజనేయులుగౌడ్, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణగౌడ్, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, పంజాల పెంటయ్య, బండారు ఆగమయ్యగౌడ్, బెండ ప్రవీణ్, ఎండి.అక్బర్, ఎండి.మోహిన్, కాసుల రఘునందన్, నారగోని మహేష్‌గౌడ్, ఎలుగల నరేందర్, ఉప్పలయ్య, దస్తగిరి, సంకూరి నాగరాజు, కురిమిళ్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కష్టపడి చదువుకోవాలి : మాజీ సర్పంచు బొర్ర సంతోష రమేష్

బీబీనగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడి చదుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాయరావుపేట గ్రామ మాజీ సర్పంచు బొర్ర సంతోష రమేష్ అన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన క్రీడలోల గెలుపొందిన విజేతలకు బహుమతులను ఆయన అందజేశారు. ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరిత, ఎస్ఎంసి చైర్మన్ చంద్రకళ, ఉపాధ్యాయులు, మాజీ వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పిసిఎల్‌లో హర్ ఘర్ తిరంగా వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా భారత ప్రధాని మోడీ పిలుపు మేరకు గురువారం హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా హెచ్‌పిసిఎల్ ఘట్‌కేసార్ పైన్‌లైన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు, శ్రామికులందరికీ తిరంగా జెండాలను అందజేసి వారి ఇండ్లపై ఎగురవేయాలని కోరారు. క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కిట్ బాక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ డిజిఎం అజయ్‌పాల్, సిబ్బంది నవీన్‌రెడ్డి, అయ్యప్ప, లోహిత్‌కుమార్ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

## రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

భువనగిరి రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త



బీబీనగర్ మండల పరిధిలోని పగిడిమర్రి రైల్వే స్టేషన్ సమీపంలోని 238/26-24 కిలో మీటర్ ఎగువలైన్ దిగువ లైన్ మధ్యలో లైన్ ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లుగా ట్రాక్ పెట్రోలింగ్ మ్యాన్ భువనగిరి రైల్వే స్టేసన్ మాస్టర్‌కు సమాచారం అందించారు. గురువారం ఉదయం సంఘటన స్థలానికి రైల్వే పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి సుమారు 45 ఏళ్ల వయస్సు ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు. రైలు బండి కింద పడి చనిపోయినట్లు గుర్తించిన రైల్వే పోలీసులు కేసు నమొదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని శరీరంపై లేత ఆకుపచ్చ టీ షర్టు, ఆకుపచ్చ నైట్ పాయింట్, బ్లాక్ షూ ఉన్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె.కృష్ణారావు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వెంటనే 9848222169, 8712568454కు ఫోన్‌లో సమాచారం తెలపాలని ఆయన

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

నాగారం 15 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గృహ అవసరాల నిమిత్తం తప్పనిసరైతే ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

మిర్యాలగూడ, అగస్టు 15 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డుకాలనీలో నడుచుకుంటూ వెళుతున్న మహిళపై దాడి చేసిన గుర్తు తెలియని దొంగమూడు తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లిపోయిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. విశ్వసనీయ సమాచారంమేరకు హౌసింగ్ బోర్డుకాలనీకి చెందిన గజ్జల లక్ష్మమ్మ పాలు తీసుకువచ్చేందుకు సమీప మిల్క్ దుకాణం వద్దకు నడుచు కుంటూ వెళుతుండగా చెట్టు పక్కన నక్కి ఉన్న గుర్తు తెలియని దుండగుడు ఒక్కసారిగా మహిళపై దాడి చేసి గొలుసు తెంపుకొనిపారిపోయినట్లు సమాచారం. గమనించిన కొందరు వెంటపడినప్పటికీ దుండగుడు పరారైనట్లు సమాచారం. ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు, సిసి కెమెరాలలో నమోదైన దృశ్యాలను పరిశీలించి, దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## ఉత్తమ జిల్లా ఎపివో అవార్డు అందుకున్న యం.శ్రీనివాస్

పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు15,ప్రభాతవార్త:

మహత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకంలో జిల్లాలో ఉత్తమ సేవలందించిన పిఏపల్లి మండల ఎపివో యం,శ్రీనివాస్‌కు జిల్లా ఉత్తమ అవార్డును జిల్లా అధికారుల చేతుల మీదగా అందుకున్నారు,గురువారం నాడు జిల్లా కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీనారయణరెడ్డి,ఎంఎల్‌సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ చేతుల మీదగా ఉత్తమ అవార్డు,ప్రశంసా పత్రాలు ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతు నా అవార్డు ఎంపికకు సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.



కోదాడ

వార్త

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**కోదాడ ప్రభాతవార్త:**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో, విద్యాసంస్థలలో, వివిధ పార్టీల కార్యాలయాలలో, స్వచ్ఛంద సంఘాలు, కార్మిక సంఘాలు తదితరాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక శాసనసభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ గావించి పలు కార్యాలయాలలో జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా మండలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం మున్సిపల్ కార్యాలయం గాంధీ పార్క్ బాపూజీ శాఖ గ్రంధాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, బాప్టిస్ట్ చర్చిలలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆజాద్ నగర్‌లో గల మహిళా మండలిలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నూనె సులోచన, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మహిళా మండలి సభ్యులు యిమ్మడి కల్పన, కొత్తూరు విజయ, నూనె ఉష, మహిళలు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి జెండా ఆవిష్కరణ గావించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ సామినేని ప్రమీల పతాకా విష్కరణ గావించారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఆర్డీవో సూర్యనారాయణ పతాఆకావిష్కరణ గావించారు. ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్డిఓ సూర్యనారాయణ జెండ ఎగరవేశారు. ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ సాయి గౌడ్ పతాకావిష్కరణ చేశారు. పట్టణంలోని 12వ వార్డులో ఏర్పాటు చేసిన 100 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆవిష్కరించారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మునగాల ప్రభాతవార్త:**

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆంజనేయులు జాతీయ పతాక ఆవిష్కరణ చేయగా, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ రామకృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, గ్రామపంచాయతీ నందు ప్రత్యేక అధికారి ఆంజనేయులు, వ్యవసాయ శాఖ కార్యాలయములో ఏవో అనిల్ కుమార్, గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి లలితాదేవి, ఎంఈఓ కార్యా లయంలో ఎంఈఓ సలీం షరీఫ్, ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ రవీందర్, తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, కస్తూరుబా గాంధీ పాఠశాలలో ప్రత్యేక అధికారి సునీతరాణి, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం నగేష్, రైతు వేదికలో ఏఈవో ఉప్పయ్య, ప్రభుత్వ పాఠశాలల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ హాస్టల్



నందు వార్డెన్లు, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నందు ప్రత్యేక అధికారులు, పలు ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు బ్యాంకుల్లో ప్రధాన కూడళ్లలో ప్రజలు పెద్ద ఎత్తున జాతీయ జెండా ఆవిష్కరణలు నిర్వహించి స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, సిబ్బంది, పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నడిగూడెం ప్రభాతవార్త:**



మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురూరం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యా సంస్థల్లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్, వైద్యాధికారి విద్యాసాగర్, ఏటిఎం రామలక్ష్మి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.వాణి, కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కరుణ, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, పశువైద్యాధికారి అఖిల, గ్రంధాలయ అధికారి సర్వయ్య, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి, మండల వ్యవసాయ శాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు తదితరులు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణ త్యాగాలను చేసిన వారిని గుర్తు చేసుకున్నారు. వారి ఆశయాలను సాధించాలని అన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ

**నడిగూడెం ప్రభాతవార్త:**

మండలంలోని కాగిత రామచంద్రపురం ఉన్నత పాఠశాలకు దాతలు ముందుకు వచ్చి అభివృద్ధికి సహకరించారు. విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి అలుగుబెల్లి హనుమారెడ్డి రూ.50వేలు విలువ చేసే కంప్యూటర్లు, యుపిఎస్‌లను గురువారం పాఠశాలను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులకు అందజేశారు. అదేవిధంగా విశ్రాంతి ఉపాధ్యాయురాలు కొల్లు రామ తులసి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల నిమిత్తము రూ.2000లను అందజేశారు. మధ్యాహ్న భోజన పథకం సిబ్బందికి చీరలు బహుకరించారు. ఉపాధ్యాయుల,, విద్యార్థుల సంక్షేమం దృశ్య స్టీలు వాటర్ ట్యాంకును అందజేశారు. విద్యార్థులు చదువులో రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను భావి బారత పౌరులుగా తీర్చిదిద్దటంతో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. పేద విద్యార్థులకు తమ సహకారము ఎప్పుడూ ఉంటుందన్నారు. దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గోపమ్మ, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరు వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు అప్పారెడ్డి, ఉపాధ్యాయులు ఇమామ్, సుల్తాన్, మంగ, సత్యనారాయణ రెడ్డి, మురళి, అరుణ కుమారి, రజియా తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న పిరమిడ్ ప్రదర్శన

**నడిగూడెం ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకుంది. జాతీయ జెండాతో విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేష్, ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా బ్యాగులు,పుస్తకాల పంపిణీ

**నడిగూడెం ప్రభాతవార్త:**



మండలంలోని చెన్నకేశపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థులైన తంగేళ్ల దేవేందర్, పసుపులేటి శంకర్, తంగెళ్ల వినోద్ కుమార్, కలకొండ మహేష్, కందిబండ వెంకటేష్, దేవరగట్ల కళ్యాణ్‌లు విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు బాలాజీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు.

## ఉత్తమ తహసిల్దార్‌గా ఆంజనేయులు ఎంపిక

**మునగాల ప్రభాతవార్త:**




ఉత్తమ తహసిల్దార్‌గా మునగాల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులును జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవర్ ప్రశంసా పత్రాన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యల పరిష్కారంకు తన తోటి రెవెన్యూ కార్యాలయ తనకు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన పని గుర్తింపుకు ప్రశంస పత్రం అందుకోవడం పట్ల తనకు సంతోషంగా ఉందన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత నందించిన ఎన్ఆర్ఐ దాత

### విద్యార్థులకు నగదు పారితోషికం



**నల్లగొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త** పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి జిపిఏ సాధించిన పానగల్ ప్రభుత్వ ఉన్న పాఠశాలకు చెందిన విద్యార్థులకు లండన్‌కు చెందిన ఎన్ఆర్ఐ నగదు పారితోషికాన్ని మెడల్స్‌ను అందజేసి ప్రోత్సహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణకుమారి గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్యదినెత్స వేడుకలలో భాగంగా ఈ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ముందుగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రభాతభేరి నిర్వహించి దేశభక్తికి సంబంధించిన నినాదాలను చేస్తూ బ్యాండుతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె జాతీయ పతాకావిష్కరణ గావించి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం స్వాతంత్ర్యం సాధించిన సమరయోధుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు ఆహుతులు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుల సోదరుడు డా॥విశ్వనారయణ సహకారం తో అందించిన నగదు పారితోషకాన్ని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు మెడల్స్ మరియు నగదును అందజేశారు. వారు భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ముమ్ముందు కూడా ఈ కార్యక్రమాన్ని చేపడతామని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని కోరారు. పాఠశాల అభివద్ధికి దాతలు ఇదే విధంగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాఠశాల ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*కట్టంగూర్, అగస్టు 15 ప్రభాతవార్త*

మండలంలో ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల తహశీల్థార్ కార్యాలయంలో తహశీల్థార్ గుగుతోలు ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నన్నెపంగ శ్రీను, పిఎసిఎస్ కార్యాలయంలో కార్యదర్శి బండా మల్లారెడ్డి, ప్రాథమిక అరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత, గ్రామపంచాయతీలో కార్యదర్శి అశోక్‌గౌడ్, ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు అంబటి అంజయ్య, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం నరేష్‌లుజాతీయ జెండాను ఎగురవేశారు. అయా కార్యక్రమాల్లో మాజీ జడ్‌పిటిసి యాదగిరి, మాజీ సర్పంచ్ దోమల శ్రీశైలం, మాజీ ఎంపిటిసిలు గట్టిగొర్ల సత్తయ్య, అయితగోని ఝూన్సీ నర్సింహగౌడ్, నాయకులు మిట్టపల్లి శివశంకర్, మల్లెబోయిన యాదగిరి, మర్రి రాజరత్నం, గూనల లింగయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, మాజీ విద్యా కమిటి చైర్మన్ గుండు పరమేష్‌గౌడ్, పోగుల చంద్రయ్య, ముశం ఉమేష్, లింగయ్య, సైదులుగౌడ్, కొంపెల్లి శ్రీకాంత్‌గౌడ్, గణేస్, మేడి విజయ్ కుమార్, వివిదశాఖల సిబ్బంది కుమార్‌రెడ్డి, రాంమోహన్, సైదులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల పోరాట ఫలితమే స్వేచ్ఛా జీవితం

*చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :*

ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వేచ్ఛా జీవితమని ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సైదానాయక్ అన్నారు. 78వ స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా గురువారం మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బానిస దాస్య శృంఖలాల నుంచి విముక్తి పొంది స్వతంత్ర భారతావనిగా భారతదేశం ఏర్పడి 78ఏళ్లు అయిందని సమరయోధులు నాడు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని స్మరించుకున్నారు. మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు కష్టపడి చదువుల్లో ఉన్నతంగా రాణిస్తూ దేశాన్ని అన్ని రంగాల్లో పథ్రమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆ గ్రామానికి చెందిన బందెల అంజయ్య రూ.10వేలు, వంగాల అంజిరెడ్డి రూ.6వేలు





నగదును గతేడాది పదోతరగతి వార్షిక ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తొలి మూడు స్థానాలను సాధించిన విద్యార్థులు మెట్టు హర్షవర్ధన్, నందిపాటి అక్షిత, మామిళ్ల అనూషలకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన భాగం పరమేష్ పాఠశాల కంప్యూటర్ల నిర్వహణ నిమిత్తం రూ.5వేలు నగదును అందించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు సీహెచ్ బాలకృష్ణ, పలువురు దాతల సహకారంతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యకమ్రంలో పాఠశాల చైర్మన్ మంకాల అశ్విని, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, నాతి కిరణ్‌కుమార్, అంశల శ్రవణ్, గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల ఎగిరిన మువ్వన్నెల జెండా

*చిట్యాల, ఆగస్టు 15, ప్రభాతవార్త:*




78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను చిట్యాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కృష్ణ నాయక్, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ నాగరాజు, ఎంపిడివో కార్యాలయం వద్ద మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయలక్ష్మిలతోపాటు గ్రంథాలయం, మార్కెట్ కమిటి, సింగిల్ విండో తదితర కార్యాలయం వద్ద ఆయా కార్యాల బాద్యులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ దిమ్మ వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, నేతాజి యువజన సంఘం వద్ద గుండెబోయిన సైదులు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, లారీ అసోసియేషన్, ట్రాక్టర్ అసోసియేషన్‌ల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వివధ పార్టీల నాయకులు జడల ఆదిమల్లయ్య యాదవ్, కూరెల్ల లింగస్వామి, పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, చికిలంమెట్ల అశోక్, కూరెళ్ళ శ్రీను, సాగర్ల గోవర్ధన్, నారాబోయిన శ్రీనివాస్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, ఇమ్మడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కామ్రేడ్ రాచమల్ల రామచంద్రం

**చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** పేదల పక్షపాతి రాచమల్ల రామచంద్రం అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచమల్ల రామచంద్రం అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిలు ఆ గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి రామచంద్రం పార్థీవ దేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల





పక్షాన, వ్యవసాయ కూలీల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు ఎర్రజెండా మోసిన రామచంద్రం జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శ ప్రాయమన్నారు. ఈ కార్యకమ్రంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, ఎండీ జహంగీర్, సీపీఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మినారాయణ, ఎండీ హషం, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.25 వేల ఆర్ధిక సహాయం

*నార్కట్‌పల్లి,ఆగస్టు 15 ప్రభాతవార్త*

మండలంలోని చెర్వుగట్టు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేసి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు మాజి సర్పంచ్ మల్ల బాలకృష్ణ. పాఠశాల అభివృద్ధికి పదవులతో నిమిత్తం లేకుండా ఎల్లవేళలా కృషి చేస్తున్న ఆయనకు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులంతా కృతజ్ఞతలు తెలిపారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి పాల్గొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత కారణంగా అతిధి అధ్యాపకులుగా బోధిస్తున్న ఉపాధ్యాయులకు గత కొంత కాలంనుండి తన సొంత నిధులతో వేతనాలను అందజేస్తున్న ఆయన రూ.25 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఉన్నంత కాలం ప్రజాసేవ చేస్తానని, పాఠశాలలో విద్యార్థులకు నిరంత విద్య అందే విధంగా సహాయపడతానని అన్నారు. గత పది సంవత్సరాలనుండి అతిధి ఉపాధ్యాయులకు వేతనాలనుఅందజేస్తున్న బాలకృష్ణకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు టిఫిన్ బాక్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన ఈఓ నవీన్ కుమార్, మాజి ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కోటయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి,ఆగస్టు 15 ప్రభాతవార్త*



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిక్కుల కోటయ్య అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతానం తెలిపారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. గురువారం కోటయ్య అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మాజి ఎంపిపికి ఘనసన్మానం

**నార్కట్‌పల్లి,ఆగస్టు 15 ప్రభాతవార్త** గత ఐదు సంవత్సరాలుగా నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా నిరంతరం ప్రజల సేవకు అంకితమయిన సూదిరెడ్డి నరేందర్ రెడ్డిని గురువారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటి రెడ్డి, మాజి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజి ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, భాస్కర్‌రావు, రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, భోనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





మర్రిగూడ,15ఆగష్టు,ప్రభాతవార్త:

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మర్రిగూడ మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యా లయాలలో సంబందిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్క రించారు. వివిద పార్టీ కార్యాలయాల ముందు జెండాలను మండల పార్టీ అధ్యక్షులు ఆవిష్కరించారు.కార్యక్రమంలో తహసీల్దార్ బి.శ్రీనివాసులు, సిఐ నవీన్ కుమార్; ఎంపిడివో జిసి మున్నయ్య, ఎస్ఐ కె.రంగారెడ్డి, డిటి తారక రామన్, ఎపిఎం ప్రభాకర్, ఏవో హేమలత, ఆయా గ్రామ పంచాయతీల కార్య దర్శిలు, పాఠశాలల ఉపాద్యాయులు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఎరుగండ్లపల్లి సిబిఎం ప్రాథమిక పాఠశాలలో:**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఎరు గండ్లపల్లి గ్రామం సిబిఎం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.నాటి స్వాతంత్ర్య ఉధ్యమంలో పాల్గొన్న అల్లూరి సీతారామరాజు, సుభాస్ చంద్రబోస్ మహాత్మాగాంధీ, శివాజి పాత్రలు పాత్రలు ప్రదర్శించారు. జాతీయ జెండాతో భారతమాత పాత్రధారిణి ప్రత్యేకంగా ఆకర్షించింది. తెలంగాణ జానపద నృత్యాలతో కోలాటాలు,బోనాలు,వంటి చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.అనంతరం చిన్నారి విద్యార్థులకు ప్రధానోపాద్యాయులు బీరం శ్రీనివాస్‌రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుక్కడపు యాదయ్యగౌడ్, ముత్యాలు గౌడ్,వల్లంల సంతోష్ యాదవ్, స్వాతి, మమత, ఉపాద్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కో కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చండూరు,15ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ పతాకావిష్కరణ చేసి స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులను గుర్తు చేసుకుంటూ, వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.దేశభక్తి,జాతీయ సమైక్యతను చాటుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతి సిపిఐకి తీరని లోటు

చింతపల్లి,15ఆగష్టు,ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు సిద్దగోని మల్లయ్య మృతి బాధాకరం అని సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని చాకలిసిరిపల్లి గ్రామానికి చెంది కమ్యూనిస్టు పార్టీ నాయ కుడు మల్లయ్య అనా రోగ్యానికి గురై బుధవారం మృతి చెందారు.గురువారం మృతుడి స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో వెంకయ్యతోపాటు మండల కమిటి సభ్యులు మల్లయ్య మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వెంటయ్య మాట్లాడుతూ కమూనిస్టు పార్టీ సిద్దాంతాలకు ,పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరి తాను నమ్మిన సిద్ధాంతాలకోసం తుది శ్వాస వరకు ఎర్రజెండా పక్షాన నిలిచారన్నారు.ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటని ,మల్లయ్య ఆశయ సాధనకోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటి సభ్యులు వింజమూరి నరసింహ, మల్లోజు శేఖరాచారి, సంబారి శంకర్,గ్యార పరశురాములు,ఐతపాక మల్లయ్య కర్ణకంటి అందాలు,మాదగోని భారతమ్మ,మాదగోని యాదయ్య, ఇస్లావత్ పాప ,తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి అభివృద్ధి దిశగా ఎల్ ఆల్ఫా

...భవాండ్లపల్లి చెన్నయ్య

చింతపల్లి,15ఆగష్టు,ప్రభాతవార్త:



స్వశక్తి అభివృద్ధి దిశగా ఎల్ ఆల్ఫా కంపెనీ ఉద్యోగ నిర్మూల లక్ష్యంగా ఆర్థిక స్వావలంబన దిశగా కంపెని పెట్టి నిరుపేద నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని సర్ధార్ పబ్లిక్ రైట్స్ ఫోరం ఇంచార్జ్ భావాండ్లపల్లి చెన్నయ్య అన్నారు.78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఎల్ ఆల్ఫా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మాల్ ఆఫీస్ నందు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు త్యాగాల ఫలితంగా ఫలించిన స్వాతంత్ర్య భారత దేశంలో ఈ దేశ ఫలాలు అన్ని వర్గాలవారికి సమానంగా అందాలంటే,ఆర్థిక సమానత్వ దిశగా ప్రభుత్వాలు పరిపాలన సాగించే విదంగా కొనసాగించాలని అన్నారు.ఆ దిశగా స్వశక్తి అభివృద్ధి దిశగా ఎల్ ఆల్ఫా యాజమాన్యం కురుమేటి రామకృష్ణ ఉద్యోగ నిర్మూల లక్ష్యంగా ఆర్థిక స్వావలంబన దిశగా కంపెనీ పెట్టి నిరుపేద నిరుఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎల్ ఆల్ఫా కంపెనీ యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణమాదిగ,నల్ల సైదులు, ఆల్ఫాకంపెనీ మేనేజర్ తంగళ్ల కృష్ణ దుర్గేష్, రవి,రాజేష్,సరిత,దామర రామకృష్ణ,రాజేష్ అయోధ్య, మహేష్,అరుణ,కొండల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**నార్కట్‌పల్లి,ఆగస్టు 15 ప్రభాతవార్త** విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకు దేశ స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు.గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని మాండ్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఆద్యంతం దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు ఆహుతులను అలరించారు.వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో వెజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాజి వార్డు సభ్యులు గుర.రాములు, దొండ చిన్న రమేష్, అల్దాస్ రాజు, బండ శ్రీకాంత్ రెడ్డి, నన్నూరి జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న గాంధీజి విద్యార్థిని

చండూరు,15ఆగష్టు,ప్రభాతవార్త:



భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగా పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల నిర్మూల లక్ష్యంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలలో నల్లగొండ జిల్లా స్థాజ 3వ బహుతిని సాధించిన గాంధీజీ విద్యాసంస్థల 10వ తరగతి విద్యార్థిని ఎన్.హన్సిక జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ చేతులమీదుగా ప్రశాంసా పత్రాన్ని గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రండ్‌లో అందుకున్నట్లు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని హన్సికను గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక , కందుల కృష్ణయ్య,విద్యార్థులు అభినందించారు.

## ఆర్డీవో,తహసీల్దార్‌లను సన్మానించిన

..దోటి సుజాత వెంకటేష్ యాదవ్



**చండూరు రూరల్,15ఆగష్టు,ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఆర్‌డివోగా అవార్డు పొందిన ఆర్డీవో సుబ్రమణ్యంను ,ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు పొందిన దశరథను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ గురువారం ఆర్డీవో కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహ్మాద్ సుజావుద్దిన్,గుండ్రపల్లి మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు,గంట సత్యం,మాజి ఎంపిటిసి పల్లె వెంకన్న, తాస్కానిగూడెం మాజి సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లైబ్రేరియన్‌గా అవార్డు అందుకున్న యుగందర్

చండూరు,15ఆగష్టు,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలోని గ్రంధాలయ పాలకులు ఎం.యుగందర్‌కు గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,ఎస్పీ శరత్‌చంద్ర పవార్ చేతులమీదుగా ఉత్తమ లైబ్రేరియన్‌గా అవార్డు అందుకున్నారు.కార్యక్రమంలో అధికారులు ,తదితరులు ఉన్నారు.






# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఫోటో టిఎంజి 20, 21 జాతీయ జెండా ఎగురవేస్తున్న అధికారులు

*నకిరేకల్ 15 ప్రభాతవార్త*

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నకిరేకల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలా జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన పిలుపు మేరకు చాలా వరకు తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శిలతో పాటు పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వివిధ రకాల



పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అన్ని గ్రామపంచాయతీలకు సర్పంచ్‌లు లేకపోవడంతో ఆయా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలి

*నకిరేకల్ 15 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలో గురువారం ముత్యాలమ్మ బోనాల పండుగను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలను సమర్పించి తమ భక్తి ప్రభత్తులు చాటుకున్నారు. నూతన బోనంలో అమ్మవారికి నైవేద్యం వండి, కుంకుమ, పసుపుతో అలంకరించి మహిళలు బోనాలు ఎత్తుకోని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకవచ్చి ముత్యాలమ్మ ఆలయానికి వచ్చి మహిళలు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా తమ మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో కూడా ముత్యాలమ్మ అమ్మవారి బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దైద రవిందర్, నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, యాతాకుల అంజయ్య, కొండ జానయ్య గౌడ్, మాజీ చైర్మెన్ దాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ నడికుడి ఉమారాణి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పల్స శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న దైద రవిందర్

*నకిరేకల్ 15 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలో పెద్ద ఎత్తున నిర్వహించినటువంటి బోనాల పండుగ వైభోత్సవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వంటపాక నక్షత్, చనగోని రాజశేఖర్, దైద సురేష్, ప్రమోద్, వంటేపాక యాదగిరి, పందిరి సతీష్, వంటేపాక సతీష్, నర్సింగ్ మహేష్, నల్లగొండ మహేష్, కార్తీక్, వరికుప్పల ముత్తయ్య, పట్టేటి వెంకటేష్, రాములు, మాచర్ల శేఖర్, ఎర్పుల మహేష్, యనమల్ల సాయి, సందీప్, సాగర్, రవి, దాసరి రామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి

*నకిరేకల్ 15 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు.

# మహనీయుల త్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం



వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, వివిధ పార్టీ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అధికారులు, యజమానులు, నాయకులు, ప్రధానోపాధ్యాయులు, వైద్యులు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకాలను ఎగురవేసి జెండాకు గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం వద్ద ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్



ఏసీరెడ్డి దయాకర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహాగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, అంబేద్కర్ మెమోరియల్ యువజన సంఘం వద్ద అధ్యక్షుడు బుస్సు మధుసూదన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసీరెడ్డి దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ మహనీయుల త్యాగాలతోనే దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. చిన్నకాపర్తి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వైష్ణవి, సౌమ్య, విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్‌కుమార్‌లు జెండాను ఎగురవేశారు. ఈ కార్యకమ్రంలో అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నార్కట్‌పల్లి,ఆగస్టు 15 ప్రభాతవార్త** 78వ భారత జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం మండల మంతటా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ చేసి ఎందరో త్యాగధనుల



త్యాగాలను బలిదానాలను గుర్తు చేసుకుని మనం పీల్చే స్వేఛ్చావాయువులకు ధన్యవాదాలు తెలిపి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ సమసమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.దేశనాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల వేశధారణలో అందరినీ అలరించారు. మండలం లోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, తహశిల్దార్ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ ఆయా అధికారులు చేశారు.ఎంపిడిఓ కార్యాలయంలో ఎఫ్ఎసి ఎంపిడిఓ సుధాకర్, తహశిల్దార్ కార్యాలయంలో స్థానిక తహశిల్దార్ వెంకటేశ్వర్ రావు జెండాను ఎగరవేశారు.కార్యక్రమాలలో శ్రీలత, శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, దూదిమెట్ల స్రవంతి వెంకన్న ,మాజి ఎంపిటిసిలు యాదయ్య, ముత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, పలు పార్టీల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రామచంద్రం మృతదేహానికి నివాళులు

*చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ మాజీ సర్పంచ్, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల రామచంద్రం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నకిరేకల్ ఎమ్మెల్యాప వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి వేరువేరుగా రామచందర్ం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యుఉలను పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు జిట్ట నగేష్, శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మేడి శ్రీను, నాయకులు పాల్గొన్నారు.



వార్త




































# పోలీసుల గౌరవ వందనం స్వీకరణ

## ప్రశంసా పత్రాల అందజేత

## ఆకట్టుకున్న పోలీస్ స్టాల్స్

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరై, జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కలిసి పోలీసు గౌరవ వందనం స్వీకరించిన త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. జిల్లా ప్రజలకకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు అందించిన పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. పరేడ్‌ను పరిశీలించారు. విద్యార్థుల చేత సమకుతిక నృత్య ప్రదర్శనను తిలకించి చిన్నారులను బహుమతులతో, ప్రశంసలతో ఆశీర్వదించారు. స్వతంత్ర సమరయోధులు ప్రభుత్వం తరపున సన్మానం చేశారు. విధులు నిర్వహణలో ప్రతిభ చూపిన, అన్ని శాఖల సిబ్బందికి కలెక్టర్, ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖలు ప్రదర్శించిన అభివృద్ధి స్టాల్స్‌ను సందర్శించారు. స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా రాష్ట్ర స్థాయి పోలీస్ పథకాలను కలెక్టర్ ఎస్పీ అందించారు. పరేడ్ కమాండర్‌గా ఏఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి వ్యవహరించారు.

**రాష్ట్ర స్థాయి పోలీస్ పథకాలు**

ఉత్తమ సేవా పథకం ఏఆర్ఎస్ఐ ఎస్.వెంకన్న, సేవా పథకాలు హెడ్ కానిస్టేబుల్ వై.యాదగిరి పెన్పపహాడ్ పిఎస్, హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసరావు కోదాడ రూరల్ పిఎస్, హెడ్ కానిస్టేబుల్ జి.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా స్పెషల్ బ్రాంచ్, హెడ్ కానిస్టేబుల్ జి.సత్యనారాయణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ రాష్ట్రస్థాయి ఉత్తమ సేవ, సేవా పథకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వీరికి అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

**జిల్లా అవార్డులు**

జిల్లా స్థాయి ప్రతిభ అవార్డులు అందుకున్న వారిలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, అర్మడ్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సీఐలు హుజూర్నగర్ సిఐ చరమందరాజు, సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, అనంతగిరి ఎస్సై నవీన్, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సూర్యాపేట టౌన్ ఎస్ఐ కుశలవ, కమ్యూనికేషన్ ఎస్సై రాంబాబు, ఆర్ఎస్ఐలు అశోక్, అన్వర్, ఏఎస్ఐ శంకర్, ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్, మహిళా ఎస్సై సైదాబీ ఉన్నారు. కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్, హోమ్ గార్డ్స్ ఆఫీసర్స్ ఉన్నారు.

**ఆకర్షణగా పోలీస్ స్టాల్స్**

స్వతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసే స్టాల్‌లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆర్మ్డ్ స్టాల్, షీ టీమ్స్, భరోసా సెంటర్ స్టాల్‌లు ఏర్పాటు చేయడం పట్ల పౌరులు, అధికారులు ఆసక్తికరంగా తిలకించారు. జిల్లా కలెక్టర్‌కు ఎస్పి ఆయుధాల గురించి వివరించారు.











# 100 అడుగుల జాతీయ జెండా ప్రత్యేక అకర్షణ

**.రైతన్నకు విద్యానేస్తం స్వచ్ఛంద కార్యక్రమానికి శ్రీకారం**

**నేను నా మిర్యాలగూడ సాకారం సామాజిక బాధ్యత**

*మిర్యాలగూడ, అగస్టు 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన నేను-నా మిర్యాలగూడ కార్యక్రమాన్నిసామాజిక బాధ్యతతో నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగాగురువారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి, జాతీయపతాక రూపశిల్పి పంగలి వెంకయ్య మనువడు పింగళి నర్సింహా, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసి సుమారు 15వేమంది విద్యార్థులు పాల్గొని 100అడుగుల జాతీయ జెండాను అవిష్కరించగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అంతకు ముందుకు ఎన్సీసి క్యాండేట్లు నిర్వహించిన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు కళారూపాలు పలువురిని అకట్టుకున్నాయి., తాగునీరు, పారిశ్రామిక, విద్యాభివృద్ధి, డ్రగ్స్ గంజాయి రహిత, శాంతిభద్రతల పరిరక్షణ రోడ్డు ప్రమాదాల నివారణ, స్వచ్ఛందనం-పచ్చదనం పారిశుద్ధ్యం పర్యావరణ పరిరక్షణ, కాలుష్యరహిత, ప్లాస్టిక్ వస్తువుల నిషేదం తదితరకార్యక్రమాలను ప్రజా బాగస్వామ్యంతో, ప్రజా ఉద్యమంలా, సామాజిక బాధ్యతతో చేపట్టేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.దేశానికి వెన్నెముకైనా రైతుల పిల్లలకు మెరుగైన, నాణ్యమైన ప్రభుత్వ విద్యను(6 నుండి 10వ తరగతి వరకు) అంగ్ల మాధ్యమంలో అందించేందుకు స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, బిఎల్అర్ బ్రదర్స్ సంయుక్త అధ్వర్యంలో రైతన్న పిల్లలకు విద్యా నేస్తం అనే స్వచ్ఛంద కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి, దామరచర్ల, మాడ్గులపల్లి మండలాల్లోని రైతులకు సాగు నీరందించేందుకు సాగునీటిశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతోరూ.490కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాలతో పాటు అద్దంకి-నార్కట్‌పల్లి జాతీయ ప్రధాన రహదారి మిర్యాలగూడ పట్టణ శివారులో జరిగే పలు రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో రూ.110 కోట్ల వ్యయంతో 4 పైవంతెనలు, ఒక అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు చేపట్నిట్లు తెలిపారు.అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగం విక్రయం రవాణాపై చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా పోలీస్‌శాఖ సహకారంతో వ్యాపారస్తుల తోడ్పాటు పాటుతో రాత్రి పదిన్నర గంటలకే దుకాణాలు మూసి వేసే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.స్వచ్ఛమైన మిర్యాలగూడ స్థానంలో భాగంగా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమ స్పూర్తితో పరిసరాల పరిశుభ్రతతో పాటు పారిశుద్ధ్య చర్యలను చేపట్టి ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందకు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నియంత్రించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాలతో పాటుస్థానిక ప్రాంతీయ అసుపత్రిలో పేదలకు మెరుగైన నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ కళాశాలల,పాఠశాలలను పట్టిపర్చేందుకు దాతల సహకారంతో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన మెరుగైన ఉచిత విద్యనందించేలా పనిచేస్తానన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నో వేల కుటుంబాలకుఉపాధి కల్పించే మిర్యాలగూడ పట్టణాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు పర్యావరణ, కాలుష్య నియంత్రణకు అందరి సహకారం అవసరమన్నారు. దామరచర్లమండలంలోని వీర్లపాలెం వద్ద గల యాదాద్రి పవర్ ప్లాంట్ వల్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్న ప్లాంట్‌వల్ల కాలుష్యంతో పాటు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున వాటిని అదిగమించేందుకు పచ్చదనం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, జానకీరామ్‌రెడ్డి, నాయకులు బెజ్జం సాయి,




## నీటి సమస్య పేరిట గ్రామకార్యదర్శిపై దాడి..పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

*మిర్యాలగూడ, అగస్టుమర్యాలగూడ, అగస్టు 15 ప్రభాతవార్త*

నీటి సమస్య పేరిట మహిళ గ్రామ కార్యదర్శిని దూషిస్తూ..వివాదం ఎందుకని చెప్పే ప్రయత్నం చేసిన గ్రామ కార్యదర్శిభర్తపైన దాడి చేసిన ఘటన గురువారం మిర్యాలగూడ మండలం ఐలాపురంలో చోటు చేసుకుంది. బాధిత ఐలాపురం గ్రామ కార్యదరిపోగుల సంధ్యారాణి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సదరు గ్రామ కార్యదర్శి ఫిర్యాదులో పేర్కొన వివరాలు ఇలా ఉన్నాయి.విధుల్లో భాగంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై జెండా అవిష్కరణ అనంతరం గ్రామపంచాయతీలో తన భర్త మహేష్‌తో కలిసి కూర్చొని ఉన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఐలాపురం గ్రామానికి చెందిన భాణావత్ శ్రీనివాస్, అశోక్ గ్రామపంచాయతీలోకి వచ్చిగ్రామంలో నీటి సమస్య ఉందని చెప్పగా..పరిష్కరిస్తామని వివరణ ఇస్తున్న తరుణంలో..అ వ్యక్తులు నాతో గొడవ పడుతు ఒడగా..గ్రామపంచాయతీకార్యాలయం నుండి భర్తతో కలిసి బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా మా ఇద్దరిపై దాడి చేశారన్నారు. ఉద్యోగం ఎల్లా చేస్తావో...బయటికి ఎలా వెళ్తావంటూ భయబ్రాంతులకు గురి చేయగా రూరల్ పోలీసులను అశ్రయించినట్లు బాధిత గ్రామ కార్యదర్శి తెలిపింది. ఈ విషయమైమిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్‌ను సంప్రదించగా..గ్రామ కార్యదర్శి నుండి ఫిర్యాదు స్వీకరించామని , విచారణ చేసితగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

*తిరుమలగిరి 15 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో 78వ స్వాత ంత్ర్య దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు, మున్సిపల్ కమి షనర్, మే నేజర్, వార్డు ఆఫీసర్స్, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న రైటర్ శేఖర్

*నాగారం 15 ప్రభాతవార్త*




నాగారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శేఖర్ గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీల చేతుల మీదుగా ఉత్తమ అవార్డును ప్రశంసా పత్రంను అందుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభత్వం గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులను అందజేస్తారని నాగారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అవార్డును అందుకోవడం గర్వించదగ్గ విషయమని ఎస్ఐ ఐలయ్య తెలిపారు.

## ఉప్పొంగిన దేశభక్తి

*నాగారం 15 ప్రభాతవార్త*

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నాగారం మండల కేంద్రానికి చెందిన కోడూరు సంతోష్ కుమారుడు సాయి శ్రీహన్ మిలటరీ దుస్తులలో అతి చిన్న వయసులోనే దేశభక్తిని చాటుకున్నారు.

## డ్రైవర్‌కు ఉత్తమ అవార్డు

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న మండల ంలోని చౌల్లరామారం గ్రామ వాసి కమ్మంపాటి యాదయ్య 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుకు ఎంపికై గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కలెక్టర్ హనుమంత్ జెండగే చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడమే తన లక్ష్యమని తెలిపారు

## తూప్రాన్ పోలీస్ స్టేసన్‌లో జాతీయ జెండా ఎగరవేసిన పాముకుంట వాసి సీఐ రంగాకృష్ణ గౌడ్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన రంగా కృష్ణ గౌడ్ మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో సిఐగా చక్కటి విధులు నిర్వర్తిస్తూ గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐ రంగాకృష్ణ గౌడ్‌కు రాజాపేట మండలం నాయకులు, ప్రతినిధులు, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*నాగారం 15 ప్రభాతవార్త*

భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నాగారం మండల పరిధిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ రఘువీర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపిడిఓ దారా శ్రీనివాస్, పిఆర్‌డిఈ బాబురావు, ఎస్ఐ ఐలయ్య, ఏవో గణేష్, డాక్టర్ హర్షవర్ధన్, ఏపిఎం శోభరాణి, వెటర్నరీ డాక్టర్ బత్తుల రవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*మోత్కూర్ ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ ఆఫీసులో 78వ సంవత్సర స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొంతతం నాగార్జున్ రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ నాయకులు చేకూరు మల్లేష్, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, జక్క మోహన్ రెడ్డి, మామిడాల యాకేష్, జినుకల దశరథ, ఎడ్లరాం, తీగల శ్రీధర్ గౌడ్, నల్ల మాసిరెడ్డి, అన్నపు సత్యనారాయణ, పోల్కం శివ, నిలిగొండ మచ్చగిరి, గొడుగు చంద్రమౌళి, వంగల శ్రీను, కొనతం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తొలిదశ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారికి ఘననివాళి

*మోత్కూర్ ప్రభాతవార్త:*



స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద గురువారం తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 37వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమ కారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి నెలకు 20 వెల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం కోసం నిరంతరం మరితరిపించి అగ్ని ఆహుతైనా బహుజన బిడ్డ శ్రీకాంతాచారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా, రాష్ట్ర నాయకులు కలిమెల నర్సయ్య, అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ అధ్యక్షుడు, నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు చిర్ర బోయిన కొమురయ్య, అన్నం దాసు విద్యాసాగర్, గొలుసుల కొండయ్య, అవిశెట్టి రామచంద్రు, కూరెళ్ల ఉప్పలయ్య, అన్నం దాసు, మత్స్యగిరి, మోత్కూరి సురేష్ చారి, దావుద్ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

మోతె,15 ఆగష్టు,(ప్రభాతవార్త):

మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ,పాఠశాలల్లో గురువారం స్వాతంత్ర్యదినోత్సవ ఉత్సవాలను అధికారులు,రైతులు,మహిళా సంఘాలు, యువత, ప్రజలు ,జాతీయ జెండాను ఎగువేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గేయాన్ని పాడారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ అమరుల త్యాగాలతో మనకు వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ జాతీయభావంతో దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు.తహసీల్దార్ సంఘమిత్ర మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్తు నేటితరం యువతపై ఆధారపడి ఉందన్నారు.అమరుల త్యాగాలను మరువవద్దన్నారు.మండల కేంద్రంలోని హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని చిరు నాటిక ప్రదర్శించారు. కస్తూరిబా పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ ధనలక్ష్మి




విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలోఎంపిడివో ఆంజనేయులు, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, ఎంఈవో గోపాలరావు,ఎపివో నగేష్,ఏపిఎం వెంకయ్య,డా. నాగరాజు, హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుండ్లపల్ల నాగేశ్వర్‌రావు, చైర్మన్ ధనమూర్తి,ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,వివోఏలు,మహిళా సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, సూర్యాపేట:



జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. భావి తరాలకు స్వతంత్ర స్ఫూర్తిని, స్వతంత్ర మరయోధులు, వారి త్యాగాల గురించి వివరించాలని అన్నారు. మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీలు మట్టయ్య, శ్రీనివాసరావు, రవి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ఐ నారాయణ రాజు, ఆర్ఐ నరసింహ, ఎస్బీ, డీసీఆర్బీ, ఏఆర్ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం

మోత్కూర్ ప్రభాతవార్త:



78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ ప్రాంగణంలో వివిధ ఆటల పోటీల్లో సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ కోకబిక్షం ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు. బహుమతులు దాత కోక బిక్ష మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా గురువుల పట్ల తలిదండ్రుల పట్ల గౌరవంగా మెదులుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, అమ్మ ఓడి విద్యా కమిటీ చైర్మన్ దబ్బెట్టి శైలజ, అఖిలపక్ష నాయకులు భవిష్యత్తు అవిలిమలు యాదిరెడ్డి, మోహన్ రెడ్డి, బయ్యని రాజు, ఎడ్ల శ్రీను, తీపి రెడ్డి, సోమిరెడ్డి, పాత్రికేయులు కాగితాల నర్సిరెడ్డి ఉపాధ్యాయులు, ఉప్పలయ్య, వెంకటాచారి, ప్రజాభారతి సభ్యులు జయశ్రీ, దేవి అరవింద్, రామిరెడ్డి, ప్రవీణ్, బత్తిని రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో, మండల కేంద్రంలో మండలంలోని పలు గ్రామ పంచాయి ౼తీలలో ప్రభుత్వ కాం ్యాల యాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద స్పెసల్ ఆఫీసర్ యాదయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, మార్కెట్ కార్యాలయం వద్ద సెక్రెటరీ సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ వెంకటేశ్వర్లు, గ్రంధాలయం కార్యాలయం వద్ద చైర్మన్ కోమటి మచ్చగిరి, గౌడ సంఘం వద్ద బీసు సత్తయ్య, ముదిరాజ్ కార్యాలయం వద్ద మన్య భీమయ్య మండలంలోని పలు గ్రామపంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తుంగతుర్తి, ఆగష్టు 15 ప్రభాతవార్త:



దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోరు ట ఆవరణలో జడ్జీ పర్వీన్ కౌసర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీలా ్దర్ కంట ్లమయ్య, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి జగ్గునాయక్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనునాయక్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో బాలకృష్ణ, ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ నిర్మల్ కుమార్, విద్యాశాఖ కారా ్యలయంలో మండల విద్యాశాఖ అధికారి లింగయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, కవిత సబ్ ట్రెజరీ ఆఫీస్ కార్యాలయంలో విద్యాసాగర్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో శ్రీజ, రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రంథాలయంలో లైబ్రేరియన్ రంగారావు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం నర్సయ్య, పశువైద్య శాలలో డాక్టర్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య, బీజేపీ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షులు గాజుల మహేందర్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు తాటికొండ సీతయ్య, సీపీఎం పార్టీ కార్యాలయంలో కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఒరుగంటి శ్రీనివాస్, వివిధ సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేయగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనార్టీ, కస్తూర్బా గాంధీ, గిరిజన బాలికల పాఠశాలలో, బీసీ గురుకుల పాఠవాలలో, సాంఘీక గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

# సూర్యాపేట వార్త



# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెన్‌పహాడ్,15ఆగష్టు,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఒగ్గు సోమన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం వీరమరణం ద్వారా స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు.కులమత జాతీయ ప్రాంతీయ బేధాలు లేకుండా అందరూ కలిసి జరుపుకునే ఏకైక పండుగ స్వాతంత్ర్య దినోత్సవం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు దానియాకుల వెంకటేశ్వర్లు,సలహాదారులు చట్టు వెంకటేశ ్వర్లు,చలిగంటి పుల్లారావు,ఉపాధ్యక్షులు తుమ్మకొమ్మ సంజయ్ ృ,మీసాల నాగయ్య,మచ్చ మహేష్, బొల్లికొల్లి వీరస్వామి, నన్నెపంగ నవీన్, గంగారపు హరికృష్ణ,నీలకంఠ జయరా మకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

పెన్‌పహాడ్,15ఆగష్టు,ప్రభాతవార్త:



పెన్‌పహాడ్,మాచారం,నాగులపాటి అన్నారం గ్రామాలలో గురువారం ముత్యాలమ్మ బోనాల పండుగ అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాల మద్య ఘనంగా నిర్వహించారు మహిళలు ఇంటికొక బోనం వండుకొని ఊరేగింపుగా గ్రావ ందేవతలను దర్శించుకుని గ్రామాల్లో కొలవై ఉన్న ముత్యాలమ్మకు మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించ ుకున్నారు తమ పిల్లాపాపలను,పశు సంపదను చల్లగా చూడాలని ,వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని ఎటువంటి అనారోగ్యాలు దరి చేరకుండా కాపాడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలు తమ పిల్లాపాపలతో పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మద్దిరాల, ఆగష్టు 15 ప్రభాతవార్త:



78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కారా ్యలయాల ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కారా ్యలయంలో అమీన్‌సింగ్, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ అధికారి నాగయ్య, ఎంపీడీవో సత్యన ారాయ ుణరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనునాయక్, మహిళా సమాఖ్య కార్యాలయంలో తోట లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కలా అవిల్లమల్లు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎస్కె రజాక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలి

**-ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

*భువనగిరి ప్రభాతవార్త:*





కలిసికట్టుగా పనిచేసి జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల ఉద్యమ పోరాటం ఫలితముగా, బ్రిటిష్ వలస పాలకుల పాలనను అంతమొందించి, స్వతంత్ర భారతావనిగా అవతరించి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని నేడు 78 స్వాతంత్ర దినోత్సవాలు సంబరాలు జరుపుకుంటున్నమన్నారు. సుమారు 200 సంవత్సరాలు వివిధ దశలలో నిర్విరామముగా చేసిన ఉద్యమాలు, పోరాటాలు, స్వతంత్ర భారత దేశ అవతరణకు మూలకారణాలు, సాయుధ పోరాటాలలో మొదలైన నాటి స్వాతంత్రోద్యమం, మలిదశలో శాంతి అహింస మార్గాల ద్వారా స్వాతంత్ర్యము లభించిందన్నారు. జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్లి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ అందేటట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, రాచకొండ కమీషనరేట్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా పనిచేసి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని శాసన మండలి చైర్మన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం శాసన మండల చైర్మన్ స్వీకరించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే, అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, జాయింట్ కలెక్టర్ గంగాధర్, డిసిపి రాజేష్ చంద్ర, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లుతో పాటు జిల్లా పరిధిలోని వివిధ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*గుండాల ప్రభాతవార్త:*

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎన్.జలకుమారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి గూడ వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ వద్ద సిరిపురం దశరథ, చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ దుడక ఉప్పలయ్య, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ లింగాల బిక్షం, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి రచ్చ మౌనిక, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు ఎండి.ఖలీల్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ఎస్ఓ విజయలక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి.సైదులు, బీసీ బాలుర వసతి గృహం వద్ద వార్డెన్ కిరణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ హైమావతి, పశు వైద్యశాల వద్ద డాక్టర్ ప్రత్యూషలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటీసీ మందడి రామకృష్ణ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, నాయకులు డాక్టర్ పాడిచెట్టి వెంకన్న, గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతం ప్రకాష్, ఇమ్మడి దశరథ, మద్దెపురం రాజు, దార సైదులు, డిప్యూటీ తహసిల్దార్ ఎన్.నీలిమ, ఎంఆర్ఐ ఏ.అనసూర్య, వివిధశాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాయంలో ఎంపీడీవో ఇందిర, సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శాంతిలాల్, రైతు వేదికలో ఏఓ సుజాత, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ పాండు, ప్రెస్ క్లబ్, అంబేద్కర్ విగ్రహం దగ్గరు సురవంగా శ్రీను, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామపంచాయతీలో కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌పిఎస్, బీజేపీ, బీఆర్ఎస్, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బోర్డర్‌లో ఆర్మీ జవాన్లు ఉగ్రవాదుల దాడిలో ఎలా మృతి చెందుతున్నారని, భార్య బిడ్డలకు ఎలా దూరం అవుతున్నారని, కళ్లకు కట్టినట్లు ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శన చేసిన చిన్నారులను గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తకుద్దీన్, సబ్ స్టేషన్‌లో ఏఈ బిక్షపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా, పశు వైద్యశాలలో డాక్టర్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దుర్గేశ్వరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ జంగిటి కృష్ణ, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బీజేపీ పార్టీ కార్యాలయంలో త్రుతు నాయక్, పడాల ముత్యాలు, మెమోరియల్ హైస్కూల్లో కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్, విశ్వ భారతి గ్లోబల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ భాస్కర్, అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, భాగ్యలక్ష్మి, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, రైతు వేదికల్లో ఏఈవోలు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యూస్సీ లక్ష్మీబాయి, సూపరింటెండెంట్ వినోద్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఏఎస్ఓ శ్రీనివాస్, ఆర్ఐలు జహంగీర్, రఘురాం, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

*ఆలేరు ప్రభాతవార్త:*



భారత స్వాతంత్ర 78 దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, వార్డు కౌన్సిలర్ చింతపంఢి సునీత శ్రీనివాస్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, అగండి ఆంజనేయులు, కుల్ల నర్సింహులు, పోరాళ్ల సతీష్, అంగడి ఆంజనేయులు, కుల్ల నర్సింహులు, పోరాళ్ల సతీష్, ముదిగొండ శ్రీకాంత్, బహదూర్ పేట వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, సిద్దిరాజు, పర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ పేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

*ఆలేరు ప్రభాతవార్త:*



భారత 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని గురువారం బహదూర్ పేటలో స్థానిక సారబుడ్ల శ్రీరామ్ రెడ్డి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయులు మమత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా సంఘమిత్ర సేవా సమితి సభ్యులు బొట్ల సంపత్ హాజరయ్యారు. ముందుగా సారాబుడ్ల రాంరెడ్డి ప్రాథమిక పాఠశాలకు 20 బెంచీలను బౌకరణ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పి సంస్థ చైర్మన్ వస్పరి స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘమిత్ర సేవా సమితి ఉచిత విద్య వైద్యం ఉపాధి లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు జాతీయ గీతాలతో నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సారాబుడ్ల వెంకట్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మాజీ డైరెక్టర్ కుండే సంపత్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, పాల సంఘం చైర్మన్ బర్మా మధు, కమ్మంపల్లి శ్రీరాములు, దొంతుల నరేష్, వస్పరి బాలయ్య, కమ్మంపల్లి జహంగీర్, వస్పరి నర్సయ్య, ఉపాధ్యాయురాలు సరళ, నాజా, సిబ్బంది జంపాల అంజయ్య, పర్శి తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగా విద్యార్థులకు బహుమతులు పంపిణీ

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. యువసేన సభ్యులు సూధగాని రాజు గౌడ్, బుడిద నవీన్, ప్రసాద్, నగేష్, సందీప్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కన్నుల పండువగా స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలు

మేళ్లచెరువు ఆగష్టు 15 ప్రభాతవార్త

మండలంలోని 35 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలను పుర వీదుల్లో విద్యార్థుల ర్యాలీలు అత్యంత ఘనంగా జరి గాయి. మేళ్లచెరువు జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో కాకునూరు వెంకటరెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాలలో నర్సింహారావు, హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలో కోటేశ్వరరావు, ఉర్దూ పాఠశాలలో షేక్ తస్లీం, వెంకట రామాపురంలో రామకోటేశ్వరరావు, ఎర్రగట్టుతండా శ్రీధర్, వేపలమాదారంలో నాగేశ్వరరావు, హేమ్లతండాలో రమేష్, కిందితండాలో వీరస్వామి, మంగలికుంట తండాలో రమేష్, గాంధీనగర్ తండలో బ్రహ్మాచారి, దుబ్బతండలో వీరయ్య, కందిబండ జడ్పీహెచ్‌ఎస్‌లో అరుణ్‌కుమార్, ప్రాథమిక పాఠశాలలో సుధాకర్, నల్లబండగూడెంలో రమేష్, రేవూరు జడ్పీహెచ్‌ఎస్‌లో ఫాతిమా బేగం, హరిజనవాడలో ప్రాథమికలో మాన్‌సింగ్, ప్రాథమికోన్నతలో షరీఫ్, రామాపురం జడ్పీహెచ్‌ఎస్‌లో రామునాయక్, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో నరిసింహారెడ్డి, ప్రాథమికోన్నతలో బాలయ్య, యతిరాజపురంతండలో పుల్లయ్య, కస్తూరిబాలో హరిత, వెల్లటూరులో శ్రీను నాయక్, నవభారత్‌లో పాపిరెడ్డి, శాంతి పాఠశాలలో వీరారెడ్డి, ఐడియల్‌లో రమణకుమార్, కృషిలో వెంకటరెడ్డి, అబ్బాస్‌లో శ్రీనివాసరెడ్డి, కృష్ణవేణిలో ఓబుల్‌రెడ్డి, లిటిల్ స్కాలర్‌లో పావనిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారి భూక్య సైదానాయక్, దస్తగిరి, మదనాచారి, భాను, వెంకటేశ్వర్లు, మురళికుమారి, పొనగండ్ల నారపురెడ్డి, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 27న మహారుద్రాభిషేకం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 15 ప్రభాతవార్త

అక్టోబర్ 27న హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్‌లో లోక కళ్యాణార్థం నాగు సాధువులచే నిర్వహించే శివ మహారుద్రాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు ఆధ్యాత్మిక భావాలు కలిగిన ప్రముఖులు హాజరై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బాబా శిష్యులు రాజా వర్మ పాల్గొన్నారు. రాజా వర్మ మాట్లాడుతూ ఇట్టి మహోత్తరకార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు అందరు అభిషేక కార్యక్రమానికి వచ్చి జయప్రదం చేసి తిలకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు,రైస్ మిల్లర్స్ నాయకులు గజ్జి ప్రభాకర్, పోలిశెట్టి నర్సింహారావు, కోట సూర్యప్రకాశరావు, ఒరుగంటి నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర్‌గౌడ్,



యరగాని శ్రీనివాస్‌గౌడ్, శ్రీనుమేస్త్రీ, కన్నెగుండ్ల అశోక్, కీతా మల్లికార్జున్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గుడిపాటి అనిల్, కసమర్లపూడి మురళి, గుండా శ్రీనివాస్, ఏలూరి రాంబాబు, నీరుమల్ల నరసింహారావు, మధిర ప్రతాప్‌రెడ్డి, నాగిరెడ్డి, వల్లపుదాసు కోటయ్య, కీతా సుధాకర్, యడ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ప్రాణత్యాగంతోనే తెలంగాణ

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 15 ప్రభాతవార్త

అమరుడు శ్రీకాంతాచారి ప్రాణత్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పలువురు విశ్వబ్రాహ్మణ నాయకులు అన్నారు. గురువారం తెలంగాణ అమర వీరుడు శ్రీకాంతాచారి 37వ జన్మదిన కార్య క్రమాన్ని హుజూర్‌నగర్ విశ్వ బ్రాహ్మణ సంఘం, కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లోని ఇందిరాచౌక్ వద్ద ప్రత్యేకకేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా శ్రీకాంతాచారి ప్రాణత్యాగం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే బడుగు, బలహీన వర్గాల నిరుద్యోగులకు నియామకాలు, నీళ్లు, నిధులు కూడా వస్తాయని ఆశించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో చేపూరి నరసింహాచారి, రాగి శ్రీనివాసచారి, గోదూరి బ్రహ్మాచారి, ఉపేంద్రచారి, నాగాచారి, వీరాచారి, శ్రీనివాసాచారి, ఏ.శ్రీనివాసచారి, శ్రీపాది రంగయ్య, మంగాచారి, బ్రహ్మాచారి, విశాకుల శ్రీనివాసచారి, నెమ్మి నవీన్‌చారి, రమణచారి, జాతీయ బిసి సంక్షేమ



సంఘం నియోజకవర్గఅధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్‌నాయుడు, హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కృష్ణ, ఎస్‌కె.సైదా, కంకణాల పుల్లయ్య, రవినాయక్, దొంతగాని సత్యనారాయణ, చప్పిడి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు మండలంలో వైభవంగా జెండా పండుగ

### ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు పేదలకు అందాలి

### -డిసివో, మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.పద్మ

మేళ్లచెరువు ఆగష్టు 15 ప్రభాతవార్త

మేళ్లచెవు మండలంలో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమాలు, జెండా పండుగలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో మండల స్పెషల్ ఆఫీసర్, డీసివో ఎస్.పద్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు సక్రమంగా పేదలకు అందాలనిపిలుపునిచ్చారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పోలేని జ్యోతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పరమేష్, మండల వ్యవసాయ కార్యాలయంలో పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల విద్యాకార్యాలయంలో భూక్య సైదానాయక్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రెట్టా వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ వేణుగోపాల్, పశు వైద్యశాలలో డాక్టర్ ఉషారాణి, హాస్టల్‌లో పసూన్నరు భాస్కర్, మేళ్లచెరువు గ్రామ పంచాయితీలో షేక్ ఖాజా అజ్గర్ అలీ, వెంకటరామాపురం జిపిలో డాక్టర ఉషారా ణి, ఎర్రగట్టుతండా జిపిట. షేక్ మొసిన్, వేపలమాదారం జిపిలో పందిళ్లపల్లి గురవారెడ్డి, వెల్లటూరు జిపిలో కొత్త ఉపేందర్,



హేమ్లతండా జిపిలో కనిశెట్టి నాగేంద్ర బాబు, కప్పలకుంటతండా జిపిలో వినోద్‌కుమార్, మంగలికుంటతండా జిపిలో గుగులోతు నాగలక్ష్మి, కందిబండ జిపిలో తిరునగరు గోపి, నల్లబండగూడెం జిపిలో బండి రామకృష్ణ, రేవూరు జిపిలో ఖాజా అజ్గర్ అలీ, రామపురంలో జిపిలో పెద్ది శ్రీనివాస్‌గౌడ్, యతిరాజపురంతండా జిపిలో గోరుగంటి దీప్తి, రామాంజనేయతండా జిపిలో చక్కెర రాజశేఖర్‌రెడ్డిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో జెండా పండుగ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భారీ సంఖ్యలో మాజీ ప్రజా ప్రతినిదులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# ఉత్తమ కార్యదర్శులుగా పవన్‌కుమార్, ఉపేందర్

మేళ్లచెరువు ఆగష్టు 15 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరామాపురం గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్‌కు, కప్పలకుంటతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి కొత్త ఉపేందర్‌కు గురు వారం స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ కార్యదర్శులుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఉత్త కార్యదర్శుల ను మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు అభినందించారు.

# ఉప వ్యవసాయాధికారి అన్నపూర్ణకు ఉత్తమ అవార్డు

మేళ్లచెరువు ఆగష్టు 15 ప్రభాతవార్త

మండలంలోని వ్యవసాయశాఖ ఉప వ్యవసాయాధికారి అన్నపూర్ణకు గురువారం స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్త మ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని అధికారులు, రైతు సంఘాలు, రైతులు అభినందించారు.

# మొక్కలు నాటి చెట్లను పెంచేందుకు అధిక ప్రాధాన్యత

మేళ్లచెరువు ఆగష్టు 15 ప్రభాతవార్త




మండలంలోని రేయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ ఆవరణలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా వేలాది మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పరిశ్రమ జనరల్ మేనేజర్ సీతారామ్‌రెడ్డి మాట్లాడుతూ భారీ సంఖ్యలో మొక్కలను నాటాలని, చెట్లను పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులకు బహుమతులను, కార్మికులకు, ఉద్యోగులకు ఉత్తమ అవార్డులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్మికులకు, విద్యార్థులకు స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పి అండ్ఏ సిహెచ్.వెంకటేశ్వర్‌రావు, టెక్నికల్ అడ్వయిజర్ జివికె.ప్రసాద్, సీనియర్ జనరల్ మేనేజర్ ఎన్.బి.కె.స్వామి, పబ్లిక్‌రిలేషన్స్ డీజిఎం అంజయ్యతోపాటు ప్రియా ఎడ్యుకేషనల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు, కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

## ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని సమస్యలను గుర్తించి అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జెండాను ఆవిష్కరించి, కాలేజీ అడ్మిషన్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 33 ఏళ్ల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం నిరీక్షించిన పేద విద్యార్థులకు రేవంత్ రెడ్డి తాను కోరిన వెంటనే తిరుమలగిరికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తన చేతుల మీదుగా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఎవరేమన్నా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోత్కూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేపించానని చెప్పారు. తిరుమలగిరిలో మినీ స్టేడియం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. తుంగతుర్తిలోని వెలుగుపల్లి దగ్గర రుద్రమదేవి చెరువును రిజర్వాయర్‌గా చేస్తానని, తాటిపాముల, నందాపురం, అనంతారం, తిరుమలగిరి, తొండ, గ్రామాలకు ఎస్సీ రెస్పీ నీళ్ల రానందున దేవాదుల నుండి వచ్చే నీటిని చెన్నూరు రిజర్వాయర్ ద్వారా ఈ ప్రాంత రైతులకు త్వరలో నీటిని అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని, తాను కూడా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, వైద్యం పేద ప్రజలకు అందడానికి తిరుమలగిరిలో 30 పడకుల ఆసుపత్రిగా మార్పిస్తామని తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీని నెంబర్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. విద్య వైద్యం ఉచితంగా ప్రజలకు అందించినట్లయితే వాళ్ళు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు.



ప్రభుత్వం కూడా ఆ మార్గంలోనే చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బంజారా గాంధీగా పిలిచే రవీంద్ర నాయక్ తన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రవింద్రనాయక్ చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్ రావు, తహసిల్దార్ జాన్ మొహమ్మద్, ఎంపీడీవో లాజర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, మూల అశోక్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు అంబేద్కర్, రెహమాన్ అలీ, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషలాఫీసర్లు మూడు రంగుల జెండాను ఎగరవేసి చిన్న పిల్లలకు మిఠాయిలు పంచారు. దాంట్లో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జానీ మహమ్మద్, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లాజర్ వ్యవసాయ కార్యాలయంలో ఏవో డీ వెంకటేశ్వర్లు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సైదులు, జాతీయ ఉపాధి కార్యాలయంలో, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి శ్రీధర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ ఐ.శాంతయ్య, జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ తిరుమలగిరిలో హెచ్ఎండి శ్రీనివాస్, లైన్స్ క్లబ్‌లో అధ్యక్షుడు సోమేశ్, వివిధ సంఘాలు, యూనియన్‌లు ఆధ్వర్యంలో మూడు రంగుల



జెండాలు ఎగరవేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ఆనాడు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం నేడు ఈ స్వాతంత్రం అని వారన్నారు. అమరులకు జోహార్లు అర్పిస్తూ వారి అడుగుజాడలో నడవాలి అన్నారు. అలాంటి మహనీయులు ఉన్న దేశం మన భారతదేశం అని, అలాంటి దేశంలో పుట్టినందుకు గర్వపడాలని వారన్నారు.

# మహనీయులు త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే ఈ స్వతంత్ర దినోత్సవం అని తహసిల్దార్ శేషగిరిరావు అన్నారు. మండల కేంద్రంలోని 17 గ్రామాల్లో గురువారం 78వ స్వతంత్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్య, పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగరాజు, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కంచనపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్, బీఆర్ఎస్ నాయకులు కోక బిక్షం 60 మంది విద్యార్థులకు లంచ్ బాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘాలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

తిరుమలగిరి ప్రభాతవార్త:



రెండు లక్షల వరకు రుణామాఫీ చేసి రైతు బాంధువుడుగా సీఎం రేవంత్ రెడ్డి మారిండని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 వరకు చేశారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, చైర్మన్ శాగంటి అనసూయ రాములు, పాలకుర్తి రాజయ్య, జుమ్మిలాల్, కొండల్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# స్కూల్ పిల్లలకు ప్లేట్లు పంపిణీ

తిరుమలగిరి ప్రభాతవార్త:



ఎంపీపీఎస్ తిరుమలగిరి నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ర్థులకు వివిధ రకాల క్రీడలని నిర్వహించడం జరిగి ంది. ఇట్టి క్రీడల్లో గెలు పొ ందిన వారికి పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ బహుమతి ప్రధానోత్సవం చేశారు. పాఠశాలకి ఇంకా ఏమైనా అవసరాన్నట్లైతే మరింత మంది దాతలని సమీకరించి పాఠశాల అవసరాలని తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొంపల్లి ఉమ, ప్రధానోపాధ్యాయులు సీహెచ్.అంజయ్య, ఉపాధ్యాయులు కే.అశోక్ రెడ్డి, సీహెచ్.కవిత, కే.సత్యనారాయణ రెడ్డి, ఎన్.వెంకట్రామనర్సయ్య, బీ.సౌమ్యాబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండల కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జర్నలిస్టుల ఆధ్వర్యంలో మూడు రంగుల జెండాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్యఅతిథిగా హాజరై జర్నలిస్టులు ఏర్పాటు చేసిన జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జనరల్ ఐక్యతగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని, మీరందరూ ఎప్పుడు ఐక్యతగా ఉండాలని ఆయన తెలిపారు. మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా మీ వెంటే నేనుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జిల్లా ప్రధాన కార్యదర్శి కోమిటి సుధీర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సురుగురు శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, పులిమామిడి మల్లేష్, మండల శాఖ అధ్యక్షులు సుధీర్ భాస్కర్ రాజు, గంగాధర్, జనరల్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్ ఉత్తమ ఉద్యోగి అవార్డును జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గురువారం అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీధర్‌కు తిరుమలగిరిలోని పలువురు అభినందనలు తెలిపారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





***హాలియా, ప్రభాతవార్త. అగస్టు 15:***

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హాలియా మున్సిపాలిటీ, అనుముల మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయశ్రీ, పోలీస్ స్టేషన్‌లో సీఐ జనార్ధన్ గౌడ్, ఎస్.ఐ. సతీష్‌రెడ్డిలు, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో, వివిధ ప్రజా సంఘాల అధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ మున్వర్‌అలీ, వైస్ చైర్‌పర్సన్ పిల్లిచంద్రకళ అంజనేయులు, కౌన్సిలర్లు, మేనేజర్ అబ్దుల్ రషీద్, అర్‌వో శ్రీధర్‌రెడ్డి, పుర ప్రముఖులు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో:** అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హాలియాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పిల్లి అంజనేయులు, గౌని రాజారమేష్‌యాదవ్, ఇరిగి పెద్దులు, జూపల్లి శ్రీనివాస్, సతీష్, నకిరేకంటి సైదులు, ప్రసాద్‌నాయక్, తక్కెళ్లపల్లి సైదులు, పొదిల కృష్ణ, మొయినుద్దీన్, పాండునాయక్, పాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, గడ్డం రమణయ్య, బాబుద్దీన్, చెరుపల్లి ముత్యాలు పోషం శ్రీనివాస్‌గౌడ్, మొసంగి వెంకటేశ్వర్లు, రావుల వెంకటేశ్వర్లు, గుర్రం అమరేందర్‌రెడ్డి, భాను చందర్‌రెడ్డి, విజయ్, రిక్కల చినవెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్, యడవల్లి రంజిత్, వసంత్‌కుమార్, సింగారపు నరేష్, నర్సింహా, బొంగరాల ఏసురాజు, లింగాల మహేష్, బాలకృష్ణ, షకీల్, హనుమంతరావు, ఎల్లయ్య, చారి, నర్సింహా, శేఖర్, విఘ్నేష్, వినయ్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి పాఠశాలలో:** కృష్ణవేణి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మోని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్ పాల్గొని స్కూల్ కౌన్సిల్ ఎలక్షన్‌లో గెలిచిన విద్యార్థులకు బ్యాడ్జీలను బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, జెడ్‌ఐ నాగేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**న్యూకిడ్స్ పాఠశాలలో:** హాలియాలోని న్యూకిడ్స్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మా గాంధీ నెహ్రూ, నేతాజీ, సుభాష్‌చంద్రబోస్, సీతారామరాజు, భగత్‌సింగ్, రుద్రమదేవి, భారతమాత, జాతీయ నాయకుల వేషాధారణలో అలరించారు. అనంతరం జాతీయ జెండాను పాఠశాల డైరెక్టర్ మనాది రవీందర్ అవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్య పాఠశాలలో:** హాలియాలోని లక్ష్య పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు వేషధారణలో అలరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్‌లు విజయభాస్కర్‌రెడ్డి, సతీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**రామడుగులో:** అనుముల మండలం రామడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అఫీసర్ ఏఈవో దేవానాయక్ 15వేల రూపాయల విలువ చేసే వాటర్ ప్యూర్‌ఫైడ్‌ను పాఠశాలకరు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో మందడి సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మధు సూదన్, ఉపాధ్యాయులు ప్రసాద్, గిరి, వెంకటరమణారెడ్డి, మంచికంటి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ అరుణ, సైదులు, రాజుపాల్, యాదయ్య, లక్ష్మయ్య, సోమయ్య, సాయమ్మ, సైదమ్మ, రాంబాబు, కోటయ్య, మల్లయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు జ్వరాల సర్వే చేయాలి

**ః డాక్టర్ రవీందర్‌నాయక్**

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 15:** వైద్యాధికారులు ప్రతి రోజు జ్వరాల సర్వే చేయాలని తెలంగాణ ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ బి.రవీందర్‌నాయక్ అన్నారు. గురువారం హాలియా పీహెచ్‌సీని నల్లగొండ డీఎమ్‌హెచ్‌వో శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణలో అన్ని చర్యలు తీసుకుంటామని జ్వరాల సర్వే చేయాలని అన్ని చోట్ల నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసేందుకు సిబ్బంది చేర్చి రాష్టానికి ప్రతి రోజు నివేదిక పంపాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించి పీహెచ్‌సీ ప్రాంగణాన్ని పరిశీలించి జ్వరాలు, డెంగ్యూ, వైరల్, మలేరియా, ఇతరులు ప్రభావిత ప్రాంతాలుమందులు ర్యాపిడ్ టెస్ట్ కిట్‌లస లభ్యం, బ్లెడ్‌బ్యాంక్, ప్లేట్‌లెట్, కాంపొనెట్ యాక్సీస్ గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రామకృష్ణ వైద్యాధికారికి అవసరమైన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో



డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డీటీబీసీవో, డీడీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ గీతావాణి, డాక్టర్ కేస రవి, ప్రొగ్రాం అఫీసర్లు డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ రామకృష్ణ, చోస్ మోతీలాల్, తావునాయక్, పీహెచ్‌సీ సిబ్బంది బొడ్డుపల్లి సైదులు, దయాకర్, జావీద్, అశా వర్కర్లు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నాగార్జునసాగర్ 15 ప్రభాతవార్త** నాగార్జునసాగర్ ప్రజలందరు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్ని జ్వరాలు డెంగ్యూ జ్వరం కాదని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవింద్ర నాయక్ అన్నారు. నాగార్జునసాగర్‌లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిని గురువారం నాడు నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ట శ్రీనివాస్‌తో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులలో రోగులను ప్రత్యక్షంగా కలుసుకోని వారికి అందుతున్న వైద్య సేవల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల వాటిని అరికట్టడం కోసం తాము ఇచ్చిన ప్రణాళిక అది ఎంత వరకు అమలవుతుందో పరిశీలనకు వచ్చామన్నారు. దీనిలో భాగంగా నల్లగొండలోని ఆసుపత్రిని సందర్శించి పరిశీలించామన్నారు. అనంతరం హాలియాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న సేవలను స్వయంగా తెలుసుకున్నామన్నారు. నాగార్జునసాగర్‌లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు గురైన రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నామన్నారు. వాతావరణం పరిస్థితులు బట్టి వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరు ఆందోళన చెందకూడదని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాగార్జునసాగర్‌లో కమల నెహ్రూ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితో పాటు జిల్లా టి.బి నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణకుమారి, మిర్యాలగూడ డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ గీతవాణి, దేవరకొండ డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రవి, నల్గొండ డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ వేణుగోపాల్, డిస్టిక్ మలేరియా నిర్మూలన అధికారి దుర్గయ్య, కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

***నాగార్జునసాగర్ 15 ప్రభాతవార్త***



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులది కీలక పాత్ర అని మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ ఆదాసు నాగరాణి విక్రమ్ అన్నారు. వైస్ చైర్‌పర్సన్ పుట్టినరోజు సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ చైర్మెన్ తిరుమలకొండ అన్నపూర్ణ, కమిషనర్ దండు శ్రీను చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ ఆదాసు నాగరాణి విక్రమ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషించడమే కాకుండా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోను సేవలందించిన పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గుర్తింపు పారిశుద్ధ్య కార్మికుల కృషిని త్యాగాలను గుర్తిస్తూ వారి సంక్షేమానికి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది. ఇందులో భాగంగానే పారిశుద్ధ్య కార్మికుల సేవలను మున్సిపల్ చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీను, మున్సిపల్ చైర్మెన్ తిరుమలకొండ అన్నపూర్ణ, కౌన్సిలర్లు రామకృష్ణ, మోహన్‌రావు, హీరేకార్ రమేష్, నిమ్మల ఇందిరమ్మ, రమావత్ మంగత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంద్రాగష్టు వేడుకలు

***నేరేడుచర్ల ఆగష్టు 15 ప్రభాతవార్త***



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నేరేడుచర్ల పట్టణం, మండలంలో గురువారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాలు, గ్రామపంచాయితీలలో స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మున్సిపాల్టీ కార్యాలయంలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసిల్దార్ ఎం.మౌనిక, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి మోహన్‌బాబు, మార్కెట్ కమిటి కార్యాలయంలో చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రవీందర్‌నాయక్, ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట ఏఈ పందిరి శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయం ఎదుట వ్యవసాయాధికారి జావేద్, సహకార సంఘం ఎదుట చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాద్యాయులు బట్టు మధు, ప్రాథమిక పాఠశాలలో చల్లా వెంకటేశ్వరరావు, న్యూ అరవింద డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కట్ట ప్రవీణ్‌రెడ్డి, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, పినాకిల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ షేక్ మదార్, ప్రగతి విద్యాలయంలో ప్రిన్సిపాల్ కొప్పుల భాస్కర్‌రెడ్డి, అంజలి స్కూల్‌లో ప్రిన్సిపాల్‌అలక సైదిరెడ్డి, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు లక్ష్మినరసింహారావు తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ ఎడవెల్లి అశోక్‌రెడ్డి, ఎండివో సోమసుందర్‌రెడ్డి, మారెకెట్ కార్యదర్శి సన్నీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకురాలు శ్రీలతరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సరికొప్పుల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, వాసవిక్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకుడుసయ్యద్ హుస్సేన్, కౌన్సిలర్లు, ప్రత్యేక అధికారులు,మార్కెట్ కమిటి డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

కార్యా లయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనను సక్రమంగా సాగించే బాధ్యత జిల్లా అధికారులపై ఉందని ఒక జిల్లా అధికారిగా బాధ్యతలను ఇంకా క్రమశిక్షణతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జిల్లా అధికారులందరు ముఖ్య పాత్ర పోషించాలని కోరారు.





ప్రభుత్వ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించ వడంలో వారధిగా ముందుండాలని ముఖ్యంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలు పొందే హక్కులన్నింటిని వారికే అందేవిధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యా లయ విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.



## జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న

# సిఐ చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 15 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.చరమందరాజు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలలో భాగంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్, ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్‌ల చేతుల మీదుగా జిల్లా ఉత్తమ సిఐ అవార్డును పొందారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో గంజాయి నిర్మూలన, ఫ్రెండ్లీ పోలీసింగ్, శాంతి భద్రతలు పటిష్టంగా అమలు చేయడం తదితర సేవలో బాగంగా ఆయనకు ఈ అవార్డు లభించింది. ఉత్తమ సిఐ అవార్డు లభించిన చరమందరాజుకు హుజూర్‌నగర్ నియోజక వర్గంలోని పలువురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల నాయకులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# నల్గొండ జిల్లా సర్వోత్తముఖాభివృద్ధికి అందరి సహకారం అవసరం

**మొదటి పేజీ తరువాయి :**

నాలుగు లక్షల ఇరవై మూడు వేల 390 సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందని ఇందుకు 12 కోట్ల 41 లక్షల సబ్సిడీని ప్రభుత్వం ఇచ్చిందని చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు వినియోగదారులకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తుందని ఇందులో భాగంగా నల్గొండ జిల్లాలో రెండు లక్షల 13390 జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందని ఇందుకు గాను ప్రభుత్వం 36 కోట్ల 15 లక్షల రూపాయల సబ్సిడీని ఇచ్చిందని తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా బ్యాంకుల ద్వారా రెండు లక్షల రూపాయల వరకు రుణాలు పొందిన రైతుల రుణమాఫీ ప్రకటించిందని ఇందులో భాగంగా నల్గొండ జిల్లాలో లక్ష 71788 మంది రైతులకు 1421 కోట్ల 35 లక్షల రూపాయలు రుణమాఫీ అయిందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా



రాష్ట్రస్థాయిలో 672 దరఖాస్తులకు గాను 595 పరిష్కారమయ్యాయని జిల్లాలో 7814 దరఖాస్తులకు గాను 5785, మండలాల్లో 6549 దరఖాస్తులకు గాను 5317 పరిష్కారమయ్యాయని తెలిపారు. సాగునీటి రంగంలో భాగంగా ఎస్ఎల్‌బిసి ద్వారా 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నామని డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 3 లక్షల 61000 ఎకరాలకు నీటిని అందిస్తున్నామని అలాగే బ్రహ్మణ వెల్లేములతో పాటు



ఉదయ సముద్రం తదితర ప్రాజెక్టుల ద్వారా సైతం రైతులకు సాగునీటిని అందించనున్నట్లు వెల్లడించారు. రైతు భరోసా పథకం కింద 15 వేల రూపాయలు సబ్సిడీని అందించనున్నామని ఇందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండలో 5 ఎకరాల విస్తీర్ణంలో 20 కోట్ల



రూపాయలతో నర్సింగ్ కళాశాల నిర్మాణాన్ని చేపట్టామని ఇది ప్రారంభానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. అలాగే 20 కోట్ల రూపాయల వ్యయంతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాల అభివృద్ధి సంస్థ నిర్మాణాన్ని చేపట్టామని పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా నల్గొండ జిల్లాలో 2024-25 సంవత్సరంలో 241.90 కిలోమీటర్ల రోడ్లు, బ్రిడ్జిల మరమ్మత్తులకు 512 కోట్ల 81 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఇవే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమం కింద అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వివిధ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. డీఆర్డిఏ ద్వారా బ్యాంకు లింకేజీ కింద 355.34 కోట్ల రూపాయల చెక్కును, శ్రీనిధి పథకం కింద 25 కోట్ల 22 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. పరిశ్రమల శాఖ ద్వారా వాణిజ్య



వాహనాలకు 11 లక్షల రూపాయల చెక్కును మెప్మా ద్వారా 768.30 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా ఆయా శాఖల శకటాలను రూపొందించగా మొదటి ఉత్తమ శకటంగా వ్యవసాయ శాఖ, రెండవ ఉత్తమ శకటంగా డీఆర్డిఏ, మూడవ ఉత్తమ శకటంగా వైద్య ఆరోగ్య శాఖ, నాల్గవ ఉత్తమ శకటంగా అటవీశాఖలు గెలుచుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భం గా ఆయా శాఖలు వారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టుతో పాటు రైతు రుణమాఫీ చివరి విడత నిధుల విడుదల కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్న కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యే నిమిత్తం వెళ్లగా అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తదితరులు ప్రభుత్వ స్టాల్స్‌ను సందర్శించారు. అంతేకాక సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్సీలు నర్సిరెడ్డి, కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్





సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు పూర్ణచంద్ర, జె.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఆర్‌డిఓ రవి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# కులాలు మతాలకతీతంగా మేమంతా భారతీయులం

### -రాజాపేటలో హర్ ఘర్ తిరంగా ప్రదర్శన

రాజాపేట ప్రభాతవార్త:

కులాలు మతాలు ఏమీ లేవని మేమంతా భారతీయులమని, ప్రతి ఒక్కరూ దేశ క్షేమం కోసం పాటుపడతారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవంతోపాటు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పురస్కరించుకొని మాహాత్మ గాంధీ విగ్రహం వద్ద ప్రదర్శన నిర్వహించారు. రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా ఉట్కూరు అశోక్ పాల్గొని మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

ఆలేరు ప్రభాతవార్త:

నేడు వస్పరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇమ్మిడి నరసింహారెడ్డి గార్డెన్‌లో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ పిలుపునిచ్చారు. గురువారం ఓ ప్రకటన ద్వారా ఈ సందర్భంగా తెలుపుతూ ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక ఇమ్మడి నరసింహారెడ్డి గార్డెన్‌లో అత్యంత అంగరంగ వైభవంగా జరుపుకొని, యువకులు రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి అనే నినాదంతో విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి


మద్దిరాల, ఆగస్టు 15 ప్రభాతవార్త:



విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా 2023-24 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తన సొంత ఖర్చులతో మెమొంటోలతో పాటు నగదును అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. ప్రణాళికతో చదువుకుంటే ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం చాలా సులభం అన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో వెళ్లాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌నారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, వెంకన్నతో పాటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ ప్రతిభకు డాక్టర్ నిర్మల్ కుమార్ ప్రశంస పత్రం పొందడం పట్ల హర్షం

తుంగతుర్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:




ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వారి శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. దీనిలో భాగంగా కోదాడ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ సివిల్ సర్జన్‌గా పనిచేస్తూ తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ నిర్మల్ కుమార్‌కు జిల్లా కలెక్టర్ తేజస్ నందనాల్ పవార్ చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవం రోజు జిల్లా కేంద్రంలో ప్రశంస పత్రాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ తనకు బాధ్యత మరింత పెరిగిందని, సంతోషంగా ఉందని, అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రశంస పత్రం పొందడం పట్ల సహచర డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, మిత్రులు, వివిధ పార్టీల నాయకులు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వాడ వాడలా ఎగిరిన మువ్వన్నెల జాతీయ జెండా

### వాడ వాడలా ఎగిరిన మువ్వన్నెల జాతీయ జెండా

### -జాతి సమైక్యత, దేశ భక్తిని చాటి చెబుతూ సాగిన కార్యక్రమాలు

### -జెండాలు ఎగరవేసిన ప్రత్యేక అధికారులు

రాజాపేట ప్రభాతవార్త:

భారతదేశ 78వ, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని గురువారం రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుండి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద, యువజన సంఘాల వారు, దేశ నాయకుల విగ్రహాల వద్ద, వర్తక వ్యాపారులు, వివిధ సంఘాల వారు, కుల మతాలవారు, సీనియర్ సిటిజన్ సభ్యులు, పాల సొసైటీ కేంద్రాల వద్ద, అంగన్వాడి కేంద్రాల వద్ద, యువజన సంఘాల వారు, దేశ నాయకుల విగ్రహాల వద్ద, వర్తక వ్యాపారులు, వివిధ సంఘాల వారు, కుల మతాలవారు, సీనియర్ సిటిజన్ సభ్యులు, పాల సొసైటీ కేంద్రాల వద్ద, అంగన్వాడీ కేంద్రాలలో అనేకచోట్ల జాతీయతను దేశభక్తిని చాటి చెబుతూ జాతీయ జెండాలను ఎగురవేశారు. రాజాపేట మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం రాజేశ్వర్, రఘునాథపురంలో సంఘ భవనం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ది లింగం, తహసిల్దార్ కార్యాలయం వద్ద దామోదర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి డిపిఒ సునంద, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్, సబ్‌స్టేషన్ వద్ద చంద్రశేఖర్, వివేకానందుని విగ్రహం వద్ద సట్టు నాని, మసీదు వద్ద తయ్యాబలి, అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యక్షులు కూతురు లింగం, రజక వాడలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, పాలకేంద్రం వద్ద చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, గ్రామపంచాయతీ వద్ద ప్రత్యేక అధికారి కిషన్, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ పలుచోట్ల జెండా ఆవిష్కరణలు జరిగాయి. విద్యార్థులు ర్యాలీగా వచ్చి జాతీయ గీతం పాడగా ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉన్నత పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు దాతల సహకారంతో బహుమతులను అందజేశారు. జాతీయ నాయకుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:



యువత వ్యాపార రంగంలో రాణించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు ఏసిన జెగ్గెరి అడ్డా బెల్లంచాయ్ టీస్టాల్‌ను మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపార రంగాలను ఎంచుకొని ఉపాధి పొందుతూ మరో పది మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందించదగిన విషయం అని అన్నారు. బెల్లంచాయ్ ఆరోగ్యానికి ఆరోగ్యకరమని అన్నారు. వినియోగదారులకు సరసమైన ధరలలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని యజమాని వడ్డగాని కోటేష్‌గౌడ్ వెన్నెలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, జిల్లా నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్, పెద్దిశెట్టి సుధాకర్, రమావత్ రాజు, విప్పలపల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చిన చైర్మన్ సంధిల భాస్కర్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

భారత దేశ 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆవరణలో జాతీయ జెండా చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ పతాకావిష్కరణ చేశారు. సంస్థ అభివృద్ధికి తోడ్పాటు కావాలన్నారు. రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పాల కేంద్రమునకు నాణ్యమైన పాలన పోసిన రైతులకు, అధిక పాలను పోసిన రైతులకు, ఎంపిక చేసి వారికి రైస్ కుక్కర్లను బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్‌లు, బోర్డు డైరెక్టర్లు, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని పగిడిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఎగువలైన్ దిగువ లైన్ మధ్యలో 238/26-24కేఎంఎస్ మెయిన్ లైను ట్రాక్‌పైన ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహము ఉన్నట్లుగా ట్రాక్ పెట్రోలింగ్ మ్యాన్ భువనగిరి రైల్వే స్టేషన్ మాస్టర్ సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 45 సంవత్సరాలు ఉన్నట్లు, గుర్తు తెలియని రైలు బండి కింద పడి చనిపోయి నట్లు గుర్తించి, శవపరీక్ష నిమిత్తము భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ మార్చురి గదియందు భద్రపరిచినట్లు తెలిపారు. మృతుని శరీరంపై లేత ఆకుపచ్చ టీ షర్టు, ఆకుపచ్చ నైట్ ప్యాంటు బ్లాక్ షూ ఉన్నట్లు, గుర్తించి మృతుని ఆచూకీ తెలిసినవారు భువనగిరి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జె.కృష్ణారావు 9848222169,8712568454 ఫోన్ నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థులకు బహుమతులను అందజేయడం హర్షనీయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులను అందజేయడం హర్షనీయమని మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దాత పారిశ్రామికవేత్త మెరుగు సురేష్ సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాసాలమర్రి గ్రామానికి చెందిన మెరుగు సురేష్ గత 20 సంవత్సరాల నుండి తుర్కపల్లి ప్రాథమిక పాఠశాలలో, ములకలపల్లి, మల్కాపూర్, కొండాపూర్, తిరుమలపూర్, వాసాలమర్రితో కలిసి ఆరు గ్రామాల్లో గల ప్రాథమిక పాఠశాలలకు జనవరి 26 గణతంత్ర దినోత్సవానికి, స్వతంత్ర దినోత్సవ ఆగస్టు 15కు బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసింహ వారి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండ ముత్యాలు, సింగం అశోక్, కె.పాండు, గోనె జహంగీర్, ఒర్స భిక్షపతి, వల్లెపు మహేందర్, గోనె విజయ్, ఆర్మీ మహేందర్, శివరాత్రి బాబు, శ్యామల బాలకృష్ణ, తాళ్ల వెంకటేష్, కే.కరుణాకర్, తూటి వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ

కొండమల్లేపల్లి,ఆగస్టు 15 ప్రభాతవార్త:



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మల్లేపల్లి ఆర్టీసీ బస్టాండ్, బాలికల గురుకుల పాఠశాల, సంజీవని ట్రస్ట్ పాఠశాలలో మన కార్యాలయం - మనందరి కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. సంజీవని ట్రస్ట్ పాఠశాల వద్ద మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి మువ్వెన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలల్లో ప్రతిభ కనబరిచి జీవితంలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, జిల్లా నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, శంకర్‌నాయక్, రమావత్ రాజు, పెద్దిశెట్టి సుధాకర్, మంగ్యనాయక్, బక్కులయ్య, విప్పలపల్లి జితేందర్, అందుగుల లింగయ్య, వస్కుల శ్రీను, కొడిదాల వెంకటయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.